www.vaarthavedhikasurya.com
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME




తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 148 | బుధవారం | 26, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## మంత్రివర్గంలోకి రాజగోపాల్ రెడ్డి?

### మంత్రివర్గ విస్తరణలో దక్కనున్న చోటు



**చౌటుప్పల్, మార్చి25(వార్త వేదిక సూర్య):**
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వర్గ విస్తరణలో చోటు దక్కనున్నట్లు తెలుస్తుంది. ఉగాది తెలుగు సంవత్సరాదిని పురస్కరించుకొని రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ చేయనున్నట్లు తెలుస్తుంది.

ఈ సందర్భంగా చేపట్టనున్న మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దాదాపుగా ఖరారు అయినట్లేననే చర్చ మునుగోడు నియోజకవర్గంలో జోరుగా సాగుతుంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి అవ్వాలన్నది ఆయన చిరకాల కోరిక. అందుకు ఆయన చేయని ప్రయత్నం లేదు. హోం మంత్రిత్వ శాఖ అంటే తనకు ఇష్టమని గతంలో ఆయన అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద తన మనసులో మాటను బహిర్గతం చేశారు. తనకు మంత్రి పదవి వస్తుందని ఆశిస్తున్నా నన్నారు. ఏ పదవి ఇచ్చిన బాధ్యతతో నెరవేరుస్తానన్నారు. సామర్థ్యాన్ని బట్టి మంత్రులను ఎంపిక చేయాలన్నారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించానన్నారు. పార్టీ అభ్యర్థిని గెలిపించుకున్నానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు బిజెపిని విడిచి కాంగ్రెస్‌లోకి వచ్చానన్నారు. బిజెపిని వీడి కాంగ్రెస్‌లోకి వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలతో,అధిష్టానంతో హామీ సైతం తీసుకున్నాడట.

#### అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం

మంత్రి పదవి రాగానే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఆయా శాఖల అధికారులతో చర్చించి ఇప్పటికే ప్రణాళికలను సైతం చేసి సిద్ధంగా ఉంచుకున్నట్లు తెలుస్తుంది.గత కొంత కాలంగా వాయిదా పడుతూ వస్తున్న మంత్రివర విస్తరణ తాజాగా మళ్లీ తెరమీదికి వచ్చింది. ఉగాది పండుగ సందర్భంగా మంత్రివర్గ విస్తరణ చేయనున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

#### హై కమాండ్ గ్రీన్ సిగ్నల్!

ఈసారి నిర్వహించే మంత్రివర్గ విస్తరణలో తప్పకుండా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కుతుందనే ప్రచారం జరుగుతుంది. మంత్రి పదవిపై రాజగోపాల్ రెడ్డి అనుచరులు, అభిమానులు పూర్తిగా ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అధినాయకత్వం సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరు ఉండాలన్నది అధిష్టానానిదే తుది నిర్ణయమని ముఖ్యమంత్రి ఇప్పటికే పలుమార్లు వెల్లడించారు. దీంతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి లైన్ క్లియర్ అయినట్టేనని చర్చ జరుగుతుంది. అధిష్టానం రాజగోపాల్ రెడ్డికి మొదట్లోనే హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది. 119 అసెంబ్లీ స్థానాలున్న తెలంగాణ శాసనసభలో 15 శాతం అంటే 17 మంది మంత్రులు కొనసాగాల్సి ఉంది.2023 డిసెంబర్ 7న ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇంకా ఆరుగురికి మంత్రివర్గంలో చోటు కల్పించాల్సిన అవసరం ఉంది.మంత్రి పదవి ఆశిస్తున్న వారిలో అత్యధికులు ఉండడం వల్ల వాయిదా పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణ ఎట్టకేలకు తుది రూపం చేరుకున్నట్లు తెలుస్తుంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన ప్రయత్నం ఉగాదితో నెరవేరన్నట్లు ప్రచారం జరుగుతుంది.

## అసెంబ్లీలో లిక్కర్ లొల్లి

- మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి మధ్య వాగ్యుద్ధం
- బెల్టు తీయాలన్న ప్రశాంత్‌రెడ్డి
- ఆదాయం కోసం అడ్డగోలుగా లిక్కర్ ధరలు పెంచుతున్నారని ఆరోపణ
- రేషన్ షాపుల్లో లిక్కర్ విక్రయించిన చరిత్ర మీదని మంత్రి శ్రీధర్‌బాబు ఫైర్
- బెల్టు షాపులను పెట్టిందే నాటి బిఆర్ఎస్ ప్రభుత్వమని ప్రత్యారోపణ
- లిక్కర్ అమ్మకాలను నాలుగింతలు పెంచిన ఘనత బిఆర్ఎస్‌దే : మంత్రి జూపల్లికృష్ణారావు తీవ్ర వ్యాఖ్యలు



**హైదరాబాద్,మార్చి25(వార్త వేదిక సూర్య):**
కొత్త మద్యం పాల సీ, బెల్టు షాపుల నిర్వహణపై అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెం చుకునేందుకు లిక్కర్ రేట్లు అడ్డగోలుగా పెంచుతోందని, కొత్త మద్యం పాలసీని వెంటనే విత్ డ్రా చేసుకోవాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం కొత్త బ్రాండ్లు.. కొత్త బీర్లు, కొత్త బార్లు, కొత్త పబ్‌లు ఇదేనా ప్రభుత్వ పాలసీ అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపులు తీసేయాలని డిమాండ్ చేశారు. ఆదాయ మార్గా న్ని పెంచేందుకు బెల్టు షాపులను పెంచే ప్రయ త్నం చేస్తున్నారన్నారు. దీనికి శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలోనే అడ్డగోలుగా.. ఇష్టానుసారంగా మద్యం అమ్మకాలు జరిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి రేషన్ షాపుల్లో కూడా లిక్కర్ సేల్స్‌కు పర్మిషన్ ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందన్నారు. బెల్టుషాపులపై వారి తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. 'బెల్టు షాపులు తామే తెచ్చామని ప్రశాంత్ రెడ్డి ఒప్పుకోవడం సంతోషకరమన్నారు. బెల్టు షాపులు తాము పెంచలేదని, అలాంటి వాటిని తాము ప్రోత్సహించమని స్పష్టం చేశారు. ప్రభుత్వంలో లీకేజెస్ ఉండొద్దు అనే ఆదాయం పెంచుతామన్నామని, బీఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా ఇష్టారాజ్యాంగా చౌక షాపుల్లో మద్యం అమ్మకాలు జరిగాయని ఆరోపించారు. ఎక్సైజ్ శాఖలో లీకేజెస్ లేకుండా సర్కార్ చేపడుతుందని, అడ్మినిస్ట్రేషన్ లో మార్పులు తీసుకువచ్చి రెవెన్యూ పెంచుకుంటామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

#### మద్యం అమ్మకాలను నాలుగింతలు పెంచిన చరిత్ర మీదే?

బెల్టు షాపులు పెంచిన ఘనత బిఆర్ఎస్ దేనని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులపై మంత్రి జూపల్లి మండిపడ్డారు. బిఆర్ఎస్

మిగతా 2లో..

## ప్రసాదాలపై జిఎస్టీ ఎత్తివేత

- పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు
- సెలెక్ట్ కమిటీ ముందుకు నివేదిక
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి



**న్యూఢిల్లీ,మార్చి25(వార్త వేదిక సూర్య):**
కొత్త ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చకు చేపట్టనున్నట్లు

మిగతా 2లో..

## 35 సవరణలకు అనుమతి

- లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లుకు ఆమోదం



**న్యూఢిల్లీ,మార్చి25(వార్త వేదిక సూర్య):**
ఆన్‌లైన్ ప్రకటనలపై 6 శాతం డిజిటల్ పన్నును రద్దు చేయడంతో పాటు 35 ప్రభుత్వ సవరణలతో ఫైనాన్స్ బిల్లు 2025ను లోక్ సభ ఆమోదించింది. దీంతో బడ్జెట్ ఆమోదం ప్రక్రియ లోక్‌సభలో పూర్తయింది.ఇక రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లు పై చర్చ జరగనున్నది. రాజ్యసభ కూడా

మిగతా 2లో..

## ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జికి తొలగిన అడ్డంకులు

- 50లక్షలు మంజూరు చేసిన భట్టి



**హైదరాబాద్,మార్చి25(వార్త వేదిక సూర్య):** మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చొరవతో ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనులకు నిధులు మంజూరయ్యాయి. అర్ధాంతరంగా పనులు నిలిచిపోయి పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి

మిగతా 2లో..

## నిర్ణయం స్పీకర్‌దే!

- ఎంఎల్ఎల ఫిరాయింపుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- గతంలో ఉన్నత ధర్మాసనాల తీర్పులను ఎలా తిరిగి
- రాయగలమని ప్రశ్న పార్టీ ఫిరాయింపులకు
- వార్షికోత్సవం పూర్తి అయిందంటూ దెప్పిపొడుపు
- తదుపరి విచారణ ఏప్రిల్ 2 వ తేదీకి వాయిదా



**న్యూఢిల్లీ,మార్చి25(వార్త వేదిక సూర్య):**
తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు చర్య తీసుకునేందుకు తగిన సమయం అని చెప్పలేదని.. అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. పిటిషనర్ల తరపు న్యాయవాదులను ప్రశ్నించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరవున సీనియర్ న్యాయవాది అరియామా వాదనలు వినిపిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని.. నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరపున లోకసభ ఎన్నికల్లో పోటీ- చేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో... నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని.. అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి.. విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీ-సు ఇచ్చారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న

మిగతా 2లో..



## జమిలి ఎన్నికల జేపీసీ గడువు పొడిగింపు

- లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం

**న్యూఢిల్లీ,మార్చి25(వార్త వేదిక సూర్య):'**
ఒకే దేశం-ఒకే ఎన్నిక'పై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని 2025 వర్షాకాల సమావేశాల చివరి వారం మొదటి రోజు వరకు పొడిగించే ప్రతిపాదనను లోక్‌సభ మంగళవారం ఆమోదించింది. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' బిల్లు 2024 , కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు-2024 పై లోక్‌సభలో నివేదిక సమర్పించడానికి సమయాన్ని పొడిగించాలని

మిగతా 2లో..

## విద్యారంగంపై నిర్లక్ష్యం

- రిక్రూట్‌మెంట్లు పెరిగినా..డ్రాపౌట్స్ పెరగడమేమిటి
- ప్రభుత్వ తీరును నిలదీసిన బిజెపి ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి
- తమ హయాంలో విద్యావ్యవస్థను పటిష్టం చేశామన్న హరీష్ రావు

**హైదరాబాద్,మార్చి25(వార్త వేదిక సూర్య):**
టీచర్ల రిక్రూట్‌మెంట్ జరిగినా.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ పెరగడం ఏమిటని



తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేశారు. బడ్జెట్ పద్దులుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా వాడీవేడి చర్చ సాగింది.
బీఆర్ఎస్ ప్రభుత్వం 26 వేల మందిని మాత్రమే రిక్రూట్ చేసిందని, ఇక కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే క్రెడిట్ తీసుకుంటుందని రాకేశ్ రెడ్డి విమర్శించారు. అంతమందిని రిక్రూట్ చేశారని చెబుతున్నారు. కానీ గతంలో ఒక్కటే కాలేజీ ఉండేది. ఇప్పుడు 100కు పెరిగాయి. కానీ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మౌలిక సదుపాయాలు ఇంకా గణనీయంగా అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు. ఆయన తన ప్రసంగంలో విద్యా వ్యవస్థలో ఏర్పడిన లోపాలను ఎత్తిచూపారు. పదేళ్లలో 6,000 ప్రభుత్వ స్కూళ్లు మూత పడ్డాయని, గత ఏడాది లోపలే 1,800 స్కూళ్లు మూతపడిన విషయం గమనార్హమని చెప్పారు. అప్పుడు బంగారు తెలంగాణ అని చెప్పారు, ఇప్పుడు వజ్రాల తెలంగాణ అంటున్నారు. కానీ విద్యా రంగం మాత్రం దిగజారిపోతోంది. 1931 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేకుండా ఉన్నాయి. ఇన్ని వేల కోట్ల బడ్జెట్ పెట్టినా పరిస్థితి మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కూళ్లపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారు.

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# బండి సంజయ్ మాజీ సిఎం కేసీఆర్‌కు వెంటనే క్షమాపణ చెప్పాలి

**- కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్**

**సికింద్రాబాద్ మార్చి 25(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని వారసిగూడ పోలీస్ స్టేషన్ నందు బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం నాయకులు యాద క్రాంతి మరియు స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎసిపి మరియు ఎస్హెచ్ఓకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు సతీష్ రెడ్డి, సాయి నేత, అభి ముదిరాజ్, హేమ వర్ధన్, మురళి మరియు స్థానిక బిఆర్ఎస్ నేతలు మంద జగన్, సిహెచ్ మల్లేష్, చిలం సాయి యాదవ్, పాక సాయి బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ తిరుమల్ దాస్ నరేష్ గారు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు బిఆర్ఎస్వి యాద క్రాంతి మాట్లాడుతూ కేసీఆర్ గారి పై అనుషిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ గారు బహిరంగ క్షమాపణ చెప్పాలి లేని పక్షాన మా బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం శ్రేణులు అందరూ బండి సంజయ్ గారి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు

# 35 సవరణలకు అనుమతి

(మొదటి పేజీ తరువాయి)
ఆమోదిస్తే 2025-26 బడ్జెట్ ఆమోదం పక్రియ పూర్తయినట్లే.. 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం స్పాన్సర్ చేస్తున్న పథకాలకు రూ 5,31,850.21 కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ కేటాయింపు రూ. 4,15,356.25 కోట్లు-మాత్రమే. కేంద్ర ప్రభుత్వ రంగ పథకాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 16.29 లక్షల కోట్లు- కేటాయించారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల వాటా, గ్రాంట్లు-, రుణాలు, కేంద్రం ప్రాయోజిత పథకాల కింద విడుదల చేసే మొత్తంతో సహా రాష్ట్రాలకు బదిలీ అయ్యే నిధులు రూ. 25,01,284 కోట్లు-. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు- 4.4శాతంగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు- 4.8 శాతంగా అంచనావేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి) రూ. 3,56,97,923 కోట్లు-గా అంచనా వేశారు. జాతీయ గణాంక సంస్థ విడుదల చేసిన ఈ ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం జిడీపీ రూ. 3,24,11,406 కోట్లు-. అంటే కొత్త ఆర్థిక సంవత్సరంలో జిడిపీ 10.1 శాతం ఎక్కువగా ఉంటుందని అంచనా.

# ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జికి తొలగిన అడ్డంకులు

(మొదటి పేజీ తరువాయి)
పనుల నిమిత్తం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూ.50లక్షలను మంజూరు చేశారు. దీనిపట్ల ఘట్‌కేసర్ జేఏసీ, మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న రైల్వే బ్రిడ్జి పనులను పూర్తి చేసేందుకు సహకరించాలని ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మాజీ మంత్రి మల్లారెడ్డినికి కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో డిప్యూటీ- సీఎం భట్టివిక్రమార్కను మల్లారెడ్డి కలిసి సమస్యను వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క.. రూ.50 లక్షలను మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. నిధులు మంజూరు చేయడం పట్ల భట్టి విక్రమార్క, మల్లారెడ్డికి ఘట్‌కేసర్ జేఏసీ చైర్మన్ మారం లక్ష్మారెడ్డి, సభ్యులు, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బండారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. మాజీ మంత్రి మల్లారెడ్డి చొరవతోనే బ్రిడ్జ్ నిర్మాణం 80 శాతం పూర్తయిందని తెలిపారు. తన సొంత నిధులను కూడా బ్రిడ్జ్ నిర్మాణానికి కేటాయించడం ఆయన గొప్పతనానికి నిదర్శనం కొనియాడారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేంతవరకు సహకారం అందిస్తారని జేఏసీ, బీఆర్ఎస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిర్ణయం స్పీకర్‌దే!

(మొదటి పేజీ తరువాయి)
మూడు వారాల్లో రిలపై ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు వారాలు అయ్యిందని.. ఆ మూడు వారాలు, నోటీ-సులు ఎటు-వెళ్లాయో తెలీదని కౌశిక్ రెడ్డి న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి దాదాపు ఏడాది పూర్తి అయిందని.. ఇప్పటికీ స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా అని న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నవ్వుతూ చెప్పారు. స్పీకర్ క్వాషి జ్యూడిషియరీ అధికారాలతో ఉన్నారని.. రాజ్యాంగ పరిరక్షణకు కట్టు-బడి ఉండాలని రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలను కూడా పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై కూడా ఉందని న్యాయవాది సుందరం తెలిపారు. ఒకవేళ అది జరగడం లేదు అని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి కూడా రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. అలాంటి సందర్భంలో.. రాజ్యాంగ పరిరక్షకులుగా కోర్టులు జోక్యం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు. స్పీకర్ క్వాషీ జ్యూడిషియరీ అధికారాలతో ఒక ట్రిబ్యునల్‌గా స్పీకర్ వ్యవహరించాలన్నారు. స్పీకర్ అధికారాల్లోకి వెళ్లాలని, ఆయన వీధుల్లో జోక్యం చేసుకోవాలని కోరడం లేదని... కానీ, రాజ్యాంగ విధులు నిర్వర్తించాలని మాత్రమే తాము కోరుతున్నామన్న న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు కూడా స్పీకర్‌ను తగిన సమయం అని స్పష్టంగా చెప్పలేదన్నారు. అలాంటప్పుడు తాము వాటిని కాదని ఎలా ముందుకు వెళ్లగలమని.. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి రాయలేం కదా అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం అభిప్రాయపడింది. న్యాయవాది సుందరం మాట్లాడుతూ తగిన సమయం అనే విషయంలో ఒక్కో కేసులో ఒక్కో విధంగా నిర్ణయాలు జరిగాయన్నారు. కానీ, మూడు నెలల్లో నిర్ణయం తీసుకుని అమలు చేయాలని ఒక తీర్పులో సుప్రీంకోర్టు చెప్పిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గతంలో రాజేంద్ర సింగ్ రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుందని... కేవలం నాలుగు వారాల్లోనే నిర్ణయం కూడా జరిగి పోయిందని తెలిపారు. రాజేంద్ర సింగ్ రాణా కేసులో మూడు నెలలు కాదని.. నాలుగు వారాలే అని స్పష్టం చేయడంతో.. అనర్హత వేటు పడిందని ఆర్యామ సుందరం వెల్లడించారు. మరో కేసులో... తగిన సమయం అంటే నిర్ణయం స్పీకర్ మాత్రమే తీసుకోవాల్సి ఉంటు-ందనిని చెప్పిందని చెబుతూ పాడి కౌశిక్ రెడ్డి తరపున న్యాయవాది అరియామా సుందరం వాదనలను ముగించారు. అనంతరం తదుపరి విచారణను సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది. బీఆర్ఎస్ తరపు న్యాయవాదులు సుమారు రెండు గంటల పాటు-సుదీర్ఘంగా వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ తరపు వాదనలు ముగియగా.. తదుపరి విచారణను ధర్మాసనం ఏప్రిల్ 2కు వాయిదా వేసింది.

# ప్రసాదాలపై జిఎస్టీ ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై చర్చలకు నిర్మలా సీతారామన్ సమాధానంఇస్తూ, ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని తెలియజేశారు. సెలెక్ట్ కమిటీ- తన నివేదికను పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు సమర్పించవలసి ఉంది. ’మేము దానిని వర్షాకాల సమావేశాల్లో చేపడతామని మంత్రి తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూలైలో మొదలై ఆగస్టు వరకు సాగుతుంటాయి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందిన తరువాత డిజిటల్ రికార్డును కూడా మదింపునకు పరిగణనలోకి తీసుకోనున్నట్లు- సీతారామన్ చెప్పారు. 1961 చట్టంలో డిజిటల్ ప్రస్తావన లేనందున అది తరచు వివాదాస్పదం అవుతోందని, జనం కోర్టును ఆశ్రయించి, పాస్‌కోడ్‌ను పంచుకోకుండా రక్షణ కోరుతున్నారని ఆమె తెలిపాను. ’అందువల్ల డిజిటల్ ఒక వివాదంగా మారుతోంది. ఇప్పుడు ఉన్న ఆ లోటును కొత్త ఆదాయపు పన్ను బిల్లులో భర్తీ చేస్తున్నాం. బిల్లు సెలెక్ట్ కమిటీ- ముందు ఉందని ఆమె చెప్పారు. తనిఖీ, స్వాధీనం కేసుల్లో ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడి ఖతాలు సహా వర్చువల్ డిజిటల్ స్పేస్, కంప్యూటర్ సిస్టమ్‌ల అందుబాటు- కోడ్‌ను అధిగమించే అధికారాలను పన్ను అధికారులకు కొత్త బిల్లు దత్తం చేస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టం పరిమాణంలో సగం ఉన్న సరళీకృత ఆదాయపు పన్ను బిల్లు దావా అవకాశాన్ని, కొత్త అన్వయాన్ని కనిష్ఠ స్థాయికి చేర్చడం ద్వారా పన్నును కచ్చితత్వం చేస్తుందని ఆదాయపు పన్ను శాఖ ఇంతకు ముందు తెలియజేసింది. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరిస్తామని నిర్మలాసీతారామన్ వివరించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు ఎలాంటి జీఎస్టీ వర్తించబోదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ లేదా డిజిటల్ పన్ను ను కూడా రద్దు చేయనున్నట్లు ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అస్థిర పరిస్థితులను తొలగించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025 కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇదీ ఉంది. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తామని అమెరికా బెదిరిస్తున్న నేపథ్యంలో.. గూగుల్, మెటా, ఎక్స్ వంటి సంస్థలకు అనుకూలంగా ఉండేలా ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ తొలగించాలనే ప్రతిపాదన తీసుకొచ్చినట్లు నిపుణులు భావిస్తున్నారు. అనంతరం ఈ ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

# విద్యారంగంపై నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)
స్కూళ్లలో ఒకటే బాత్రూం ఉంటుంది, అక్కడ పందులు తిరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు ఎలా ప్రభుత్వ స్కూళ్లలో చదవగలరని అన్నారు. తల్లిదండ్రులు అప్పు చేసి ప్రైవేట్ స్కూళ్లకు పంపించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాలని పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. విద్యాశాఖ సీఎం వద్ద ఉంది. కానీ సీఎం దగ్గర చాలా పనులు ఉంటాయి.

కాబట్టి ఈ శాఖను మరొకరికి అప్పగిస్తే మంచిది. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని మెరుగుపరిచే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేకపోతే డ్రాప్ ఔట్స్ సంఖ్య ఇంకా పెరుగుతుందని ఎమ్మెల్యే సూచించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీనియర్ సభ్యుల సూచనలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రి-టైర్డ్ ఆఫీసర్ల సహాయంతో పాఠశాలల నిర్వహణను మెరుగుపర్చాలన్నారు రాకేశ్ రెడ్డి. స్కూళ్లకు కాంపౌండ్ వాల్, శుభ్రమైన వసతులు కల్పించాలని, బడ్జెట్ కేటాయింపులను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాల న్నారు. ఇకపోతే ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలకు అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

# జమిలి ఎన్నికల జేపీసీ గడువు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)
జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పిపి చౌదరి మంగళవారం ప్రతిపాదిం చారు. దీనిని సభ మూజువాణి ఓటు- ద్వారా ఆమోదించింది.

దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మోడీ ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా బీజేపీ ఎంపీ, మాజీ న్యాయశాఖ మంత్రి పిపి చౌదరి అధ్యక్షతన 39 మంది సభ్యుల జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు- చేశారు.

ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఖర్చుచ, సమయం ఆదా అవుతాయని ప్రభుత్వం చెబుతోంది. అయితే ప్రతిపక్షాలు మాత్రం అంగీకరించడం లేదు. తాజాగా జెపిసి చైర్మన్, భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపి పిపి చౌదరి గడువు హెచ్చింపు కోసం తీర్మానాన్ని లోక్‌సభలో ప్రతిపాదించారు. సభ మూజువాణి వోటుతో తీర్మానానికి ఆమోదం తెలిపింది. రాజ్యసభ నుంచి ఒక కొత్త సభ్యుని కమిటీలో చేరుస్తున్నట్లు- లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలియజేశారు. రాజ్యసభ నుంచి వైసిపి ఎంపి వి విజయసాయి రెడ్డి రాజీనామాతో 39 మంది సభ్యుల కమిటీలో ఒక ఖాళీ ఏర్పడింది. జమిలి ఎన్నికలపై జెపిసిని గత శీతాకాల సమావేశాల్లో ఏర్పాటు- చేశారు. కమిటీ- కాలపరిమతి ప్రస్తుత సమావేశాల చివరి వారం మొదటి రోజున ముగియవలసి ఉన్నది. కాగా, రానున్న వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు కమిటీ గడువును సభ పొడిగించింది. 39 మంది ఎంపిలతోఏర్పాటు- చేసిన జెపిసి ఈ బిల్లును అధ్యయనం చేస్తోంది. కమిటీలో లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. వాస్తవానికి కమిటీ- కాలపరిమితి ఏప్రిల్ 4న ముగియనున్నది.

బిల్లుపై చేయవలసిన పని ఇంకా మిగిలి ఉందని అధికార వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో జెపిసి గడువు పొడిగించే తీర్మానానికి లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలియజేసింది.

# అసెంబ్లీలో లిక్కర్ లొల్లి

(మొదటి పేజీ తరువాయి)
ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడిగిన మద్యం అమ్మకాలపై ప్రశ్నకు జూపల్లి సమాధానం ఇస్తూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో రూ. 9,000 కోట్లు ఉన్న మద్యం ఆదాయాన్ని 2023 వరకు రూ. 34,000 కోట్లకు ఎలా పెంచిందో అందరికీ తెలుసన్నారు. చట్టవిరుద్ధంగా బెల్ట్ షాపులను పెంచి వాటి ద్వారా అక్రమంగా మద్యం అమ్మించారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం స్మగ్లింగ్ ఆపడానికి దాడులు చేస్తోందని, ఫామ్ హౌస్‌లలో మద్యం తాగడాన్ని నిషేధించిందని సమాధానమిచ్చారు. ప్రశాంత్ రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమాధానం ఇస్తూ ఆర్ఆర్ఆర్ పనుల కోసం భూసేకరణ పనులకు అనుమతి వచ్చిందని, నిధుల విడుదలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని త్వరలోనే కలుస్తున్నామని చెప్పారు. విపక్ష నేతల నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయడం లేదనేది అబద్ధం అని, హరీష్ రావు, కేటీఆర్ నియోజకవర్గాల్లో రోడ్ల మరమ్మత్తుల కోసం, నూతన రోడ్లకు సరిపడా నిధులు కేటాయిస్తున్నామని వెంకటరెడ్డి సమాధాన మిచ్చారు.

**కెసిఆర్‌ను కించపరచలేదు.. మంత్రి జూపల్లి**

కెసిఆర్‌ను తాను ఎప్పుడూ కించపరచలేదు, ఇకపైన కూడా కించపరచను అని మంత్రి జూపల్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ అంటే ఉద్యమం నుంచి గౌరవం ఉందని, ఉద్యమాన్ని ముందుండి నడిపిన నాయకుడు అని అన్నారు. 1969లో 360 మంది చనిపోయినా తెలంగాణ రాలేదన్నారు. బిజెపి పాలనలో 3 రాష్ట్రాలు ఇచ్చారు.
కానీ తెలంగాణ ఇవ్వలేదని వెల్లడించారు. సోనియాగాంధీ ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని స్పష్టం చేశారు. రాజకీయంగా దెబ్బతిన్నా సోనియాగాంధీయే తెలంగాణ ఇచ్చారు అని మంత్రి జూపల్లి అన్నారు. మరోవైపు రాష్ట్రంలో బెల్టు షాపులు పెంచిన ఘనత బిఆర్ఎస్‌దేనని విమర్శించారు.

# పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించిన మంత్రి

## కిరణ్ రిజిజుపై కాంగ్రెస్ హక్కుల నోటీసు

**న్యూఢిల్లీ,మార్చి25(వార్త వేదిక సూర్య):**
కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు తప్పుడు ప్రకటనలు ఆపాదిస్తూ సభను ’తప్పుదోవ పట్టించినందుకు’ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుపై సభా హక్కుల తీర్మానానికి లోక్‌సభలోని కాంగ్రెస్ విప్ మాణిక్కమ్ టాగూర్ మంగళవారం ఒక నోటీస్ ఇచ్చారు. లోక్‌సభలో కార్యక్రమాలు, ప్రవర్తన నిబంధనావళి పరంగా రిజిజు సోమవారం సభను ’కావాలనే తప్పుదోవ పట్టించారు’ అని కాంగ్రెస్ ఎంపి టాగూర్ లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లాకు అందజేసిన తన నోటీసులో ఆరోపించారు. ’సోమవారం సభ సమావేశమైన కొద్ది సేపటికే మధ్యాహ్నం దాదాపు 12 గంటలకు కిరణ్ రిజిజు కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు తప్పుడు ప్రకటనలను ఆపాదించారు. శివకుమార్ ఆతరువాత ఆ ప్రకటనలను అబద్ధాలని, పరువునష్టం కలిగించేవని



ఖండించారని టాగూర్ పేర్కొన్నారు. తదనుగుణంగా రిజిజు వ్యాఖ్యలు సభా హక్కులకు భంగం కలిగిస్తున్నాయని, సభను ధిక్కరిస్తున్నాయని, సభలో అబద్ధపు, తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేయడం సభా హక్కులకు భంగకరం, ధిక్కరణ కిందకు వస్తున్నాయని టాగూర్ అన్నారు. ఈ వ్యవహారంలో కిరణ్ రిజిజుపై సభా హక్కుల ఉల్లంఘన పక్రియ ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నాను’ అని టాగూర్ తెలిపారు. రాజ్యాంగ పదవిని నిర్వహిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఒకరు ముస్లింలకు రిజర్వేషన్ కల్పన నిమిత్తం రాజ్యాంగాన్ని తమ పార్టీ సవరిస్తుందని ప్రకటించినట్లు- రిజిజు సోమవారం సభలో చెప్పారు. మంత్రి ఆ నాయకుని పేరు ప్రస్తావించకపోయినప్పటికీ ఆయన శివకుమార్‌ను ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేశారు. ’ఆ ప్రకటనను తేలికగా తీసుకోజాలం’ అని మంత్రి చెప్పారు. ఆ వ్యాఖ్యలు ఎవరో సాధారణ పార్టీ కార్యకర్త నుంచి కాకుండా రాజ్యాంగ పదవిని నిర్వర్తిస్తున్న నేత నుంచి వచ్చాయని రిజిజు తెలిపారు. శివకుమార్ చేసినట్లు-గా పేర్కొంటు-న్న ప్రకటనలపై ఎగువ సభను ’తప్పుదోవ పట్టించినందుకు’ రాజ్యసభలో సభా నాయకుడు జెపి నడ్డా, పార్లమంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజులపై సభలోని కాంగ్రె చీఫ్ విప్ జైరామ్ రమేష్ కూడా సోమవారం సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని ప్రవేశపెట్టిన విషయం విదితమే.

# ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాలు

## తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం

**హైదరాబాద్,మార్చి25(వార్త వేదిక సూర్య):** తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. ఓ వైపు ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మరోవైపు అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తున్నాయి.. ఓ వైపు ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు.. రెండు మూడు



రోజుల నుంచి తగ్గిన ఉష్ణోగ్రతలతో కాస్త ఉపశమనం పొందుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అలాగే.. కొన్ని ప్రాంతాల్లో ద్రోణి ప్రభావంతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.. తెలంగాణలో 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశ ముందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ ఛత్తీస్ ఘడ్ నుండి మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక మీదుగా ఉత్తర కేరళ వరకు



సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు తెలంగాణలో పొడి వాతావరణం ఉంటుంది.. ఆ తరువాత క్రమేపి రెండు నుండి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు గరిష్టంగా అదిలాబాద్ లో 38.3 కనిష్టంగా హైదరాబాద్ లో 33.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, ఖమ్మం, మహబూబ్ నగర్ లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఆదిలాబాద్..38.8, నిజామాబాద్..37.8, భద్రాచలం. .37.2, ఖమ్మం..37.2, మహబూబ్ నగర్..35.6, నల్లగొండ..35.5, రామగుండం..35, మెదక్..34.6, హనుమకొండ..34.5, హైదరాబాద్..33.6 డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. ఏపీలో ఠారెత్తిస్తున్న ఎండలు..
మంగళవారం ఏపీలోని 52 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. నేడు శ్రీకాకుళం జిల్లా -8, విజయనగరం జిల్లా-10, పార్వతీపురంమన్యం జిల్లా-12, అల్లూరి సీతారామరాజు జిల్లా-6, కాకినాడ-5, తూర్పుగోదావరి-6, ఏలూరు-2, ఎన్టీఆర్ జిల్లా 3 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉంది. సోమవారం అనంతపురం జిల్లా నాగసముద్రంలో 39.9ళీ%జ%, వైఎస్సార్ జిల్లా అట్లూరు 39.8, చిత్తూరు జిల్లా నింద్ర 39.7ళీ%జ%, నంద్యాల జిల్లా దొర్నిపాడు 39.6ప్రకాశం జిల్లా గుంటుపల్లి 39.2 అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. అలాగే మూడు మండలాల్లో వడగాల్పులు వీచాయి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






## అత్తాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదులు ప్రారంభం

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు తమ వంతుగా అండగా ఉంటామని ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ ప్రతినిధి నాగలక్ష్మి అన్నారు. అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగు తరగతి గదులను, విద్యార్థిని, విద్యార్థులకు మూత్రశాలలను నిర్మించారు. ఈ మేరకు రౌండ్ టేబుల్ ఇండియా చారిటబుల్ ట్రస్ట్ వారితో నిర్మించినందులకు వారికి స్థానిక పాఠశాల ఉపాధ్యాయురాలు కే శ్రీలత, మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్, స్థానిక కార్పొరేటర్ సంగీత లు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలను పాఠశాలకు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్రాంక్లిన్ టెంపుల్ టన్ ప్రతినిదులు గౌరవ్, నాగలక్ష్మి, రౌండ్ టేబుల్ ఇండియా చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మక్సుద్ అహ్మద్, చైతన్య, హర్షిత్, లోకేష్, సీతారాం, రాజేంద్రనగర్ మండల టిఆర్టి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, పాఠశాల ఉపాధ్యాయులు విజయ బేగం, సాయి ప్రసాదరావు, రోజారాని, సుజాత, జ్యోతి, జకీరబేగం, హేమలత, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మత సామరస్యతకు ఇఫ్తార్ విందులు ఉపయుక్తం

**- బీఆర్ఎస్ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** మత సామరస్యతకు ఇఫ్తార్ విందులు ఎంతగానో ఉపయోగపడుతాయని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి అన్నారు. మంగళవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పంచవటి కాలనీ రోడ్డు నంబర్ 4లో



గల కమ్యూనిటీ హాల్లో ఫాజిల్, ఆమీర్, మొజాహిద్ ల ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ, ముస్లింలందరూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, లక్ష్మీనారాయణ, తాజుద్దీన్, బి.ఆర్.ఎస్ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, బొమ్ము ఉపేందర్ నాథ్ రెడ్డి,మాల్యాద్రి నాయుడు, షేక్ మొహమ్మద్ ఆరిఫ్,ముత్తంగి లక్ష్మయ్య, ఏర్పుల శ్రీకాంత్, రాజేంద్ర ప్రసాద్, రామ సుబ్బా రెడ్డి, బుద్దోలు బాబు, దిలీప్, కిరణ్ యాలాల, జై, సుమనళిని, సుమన్, బొడ్డు శ్రీధర్, శ్రీనివాస్ చారి, తిరుపతి, యాలాల బెన్నీ, హరి, రేఖ, తిరుపతి, చందు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవే మాధవ సేవా ఆధ్వర్యంలో విద్యార్థులకు బిస్కెట్ల పంపిణీ

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మానవ సేవే మాధవ సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం శివరాంపల్లి లోని వెజ్ బాయ్ బాల్ నివాస్ వసతి గృహంలోని విద్యార్థులకు బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఏర్వ కుమారస్వామి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద మరియు



అనాధ పిల్లల సేవే నిజమైన మానవతా దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, చిన్న సహాయంతో వారిలో ఉత్సాహాన్ని నింపే ప్రయత్నం చేశామని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమాల్లో మరింత మంది ముందుకు వచ్చి భాగస్వాములవ్వాలని, చిన్న సహాయంతోనే సమాజంలో పెద్ద మార్పు తీసుకురావచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రమేష్ రెడ్డి, హేమలత, అనిత పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లిలో వీధిలైట్లకు మరమ్మత్తులు

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు బక్కని సాయి, విక్రమ్‌లు తెలిపారు. నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి గ్రామంలో గత నెల రోజుల నుంచి వీధి దీపాలు వెలగడం లేదన్నారు. సమస్యను వారం రోజుల క్రితం ఏఈ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఆయన స్పందించి మంగళవారం సిబ్బంది చేత మర మ్మత్తులు చేయించారన్నారు. గతంలో వీధి లైట్లు వెలగక పోవడంతో అంధాకారం అలముకునే దన్నారు. ప్రజలు బిక్కుబిక్కుమంటూ ఈ దారి గూండా వెళ్లే వారన్నారు. వీధి లైట్ల సమస్య అధి కంగా ఉండడంతో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తేవాలన్నారు.



# ఇక్ఫాయ్, టి-హబ్ ఫౌండేషన్ మధ్య అవగాహనా ఒప్పందం

**శంకర్‌పల్లి మార్చి 25 (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్‌లోని ఇక్ఫాయ్ ఫౌండేషన్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ విశ్వవిద్యాలయనికి చెందిన ఇక్ఫాయ్ అంకుర శిక్షణ సంస్థ టి-హబ్ ఫౌండేషన్ మధ్య ఒక అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. అవగాహనా ఒప్పంద పత్రాలను శంకర్ పల్లి లో గల ఇక్ఫాయ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి మార్పిడి చేసుకున్నారు.

ఇక్ఫాయ్ తరపున విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ? ఎల్.ఎస్. గణేష్ మరియు టి-హబ్ తరపున చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ సుజిత్ జాగీర్దార్ ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయ డైరెక్టర్లు మరియు ఫ్యాకల్టీ, టి-హబ్ ప్రతినిదుల బృందం సమక్షంలో పత్రాల మార్పిడి జరిగింది. ఈ సందర్భంగా ఇక్ఫాయ్ ఇంకుబేటర్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ డా॥ సాయినధ్ మణికొండ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రొ॥ ఎల్.ఎస్. గణేష్ మాట్లాడుతూ ఈ ఒప్పందం వలన పరిశ్రమ మరియు విద్యారంగం సాధికారత అనే అంశాలపై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు చక్కని అవగాహన కలుగుతుందని అన్నారు. కాబోయే యువ పారిశ్రామికవేత్తలు,




విద్యార్థులు మరియు రిసెర్చ్ స్కాలర్స్ మధ్య తమతమ ఆలోచనలను మెరుగుపరుచుకుని వ్యాపారరంగంలో ఎదుగుదల సాధించి అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలనుకునే వారికి ఇక్ఫాయ్ ఎల్లప్పుడు ఒక వేదికను సమకూరుస్తున్నదని తెలిపారు. అత్యంత నైపుణ్యంకలిగిన టి-హబ్ బృందం పర్యవేక్షణలో దేశం నలుమూలలా విస్తరించిన ఇక్ఫాయ్ గ్రూపునకు సంబందించిన విద్యాసంస్థలలో టెక్నాలజీరంగంలో నూతన ఆవిష్కరణలు పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో అవగాహణ కల్పించి యువపారిశ్రామికవేత్తల అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు దేశలో కాబోయే

టి-హబ్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ సుజిత్ జాగిర్దార్ ఈ ఒప్పంద పత్రంలోని అంశాలను ప్రస్తావిస్తూ స్టార్టప్ల అభివృద్ధికి తగిన ప్రోత్సాహం అందచేయడంలో టి-హబ్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని, ఇక్ఫాయ్ తమతో అవగాహనా ఒప్పందం వలన ఉన్నత విద్యారంగంలో తమ సేవల నిబద్ధతకు తార్కాణమని తెలిపారు. భవిష్యత్తులో వ్యాపారరంగంలో స్థిరపడాలని అభిలషించే విద్యార్థులకు ఒక మంచి మార్గాన్ని నిర్దేశించే అవకాశం టి-హబ్కు లభించిందని తెలిపారు ఈ కార్యక్రమానికి టి-హబ్ ప్రతినిధులుగా సీనియర్ ఇన్వెస్టర్ అండ్ స్టార్ట్స్ ఫండ్, సీనియర్ డైరెక్టర్ దేవిశెట్టి చింటిరెడ్డి, చీఫ్ డెలివరీ ఆఫీసర్ ఫణి కొండెపూడి, పాల్గొనగా, ఇక్ఫాయ్ రిజిస్ట్రార్ డా.విజయలక్ష్మి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఐటీయూ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**మైలర్‌దేవ్‌పల్లి, మార్చి 25 (వార్త నివేదిక సూర్య):** ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్ర మోహన్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని, వాళ్ళు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, భవన నిర్మాణ, మున్సిపాలిటీ, జీహెచ్ఎంసి ఇండస్ట్రియల్, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం, ఆశ, గ్రామపంచాయతీ, ట్రాన్స్పోర్ట్, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు, ఏఎన్ఎం, మెడికల్ అండ్ హెల్త్, సెక్యూరిటీ గార్డ్స్ ఇలా అనేక రంగాల కార్మికులు ఎన్నికల సందర్భంగా ధర్నాలు,నిరసనలు



చేస్తున్న సందర్భంలో ఇప్పటి ముఖ్యమంత్రి,నాటి మంత్రులు వచ్చి చేస్తున్న ధర్నాలకు మద్దతు ఇచ్చి ఈ ప్రభుత్వం అమలు చేయట్లేదని చెప్పారు. ఎన్నికల్లో మేము ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోతే తాము ఎన్నికల్లో నిలబడమని చెప్పారని, ఒకవేళ నిలబడ్డ కార్మికులు అందరం కలిసి మీకు బుద్ధి చెప్పే పరిస్థితులు తీసుకురాకుండా వెంటనే సమస్య పరిష్కరించాలని చెప్పి డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ రామ్మోహన్రావు, జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న, జిల్లా కమిటీ సభ్యులు జిఎం కుర్మయ్య, ఎల్లేష్, ఆలేటి ఎల్లయ్య, వీరయ్య, పెంటయ్య, పార్వతి, నరసింహ, రాజేంద్రనగర్ నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బచ్చలకూర స్వామి, జాంగిరు, చంద్రమౌళి, లక్ష్మయ్య, రమేష్, కృష్ణయ్య, జంగయ్య, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ సరూర్నగర్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌కు వినతి పత్రం అందజేత

**జి.హెచ్.ఎం.సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి**

**ఎల్ బి నగర్, మార్చి 25 (వార్త వేదిక సూర్య):** వనస్థలిపురం లో ఉన్న విద్యుత్ శాఖ సరూర్నగర్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్. ఇ .మాధవ్ రెడ్డిని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి కలిసి వేసవి కాలం దృశ్య డివిజన్లోని సమస్యలు వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లోని హయత్ నగర్లో ఉన్న శ్రీ సాయి గణపతి నగర్ కాలనీ లో నూతనంగా నిర్మించుకున్న కమిటీ హాల్ లోనికి రాకపోకలకు మరయు రోడ్డుపై



ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ని మరొక చోటుకు మార్చాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా హయత్ నగర్ లోని శివారు ప్రాంతమైన మదర్ డైరీ వెనకాల నూతనంగా ఏర్పాటైన సంక్షేమ సంఘం శ్రీ కృష్ణ నగర్ కాలనీలో దాదాపు 30 నుండి 50 వరకు ఇల్లు నిర్మించుకున్నారని ఒక ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో వేసవికాలం కావడంతో లో వోల్టేజ్ సమస్య ఏర్పడుతుందని వెంటనే మరొక కొత్త ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సూపరింటెండెంట్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులను పంపించి సమస్యను అతి తొందరగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఏ.డి.ఇ.విజయ భాస్కర్ నాయకులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రాయింగ్ రూపంలో నివేదిక ఇవ్వవాలి

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్ బి నగర్,మార్చ్ 25 (వార్త వేదిక సూర్య):** ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి చంపాపేట డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ నందు డ్రైన్స్ నిర్మాణ పనుల్లో భాగంగా పర్యటించిన అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా డ్రైన్స్ లెవెల్స్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని ఒక డ్రాయింగ్ రూపంలో నివేదిక ఇవ్వాలని అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో వాటర్ వర్క్స్ అధికారులు, బస్తీవాసులతో సమావేశం నిర్వహించారు. డ్రైన్స్ లెవెల్స్ మీద ఏ డ్రైన్ లైన్స్ ఎక్కడెక్కడ కలుస్తున్నాయో విషయం మీద అరా తీయడం జరిగింది.ముఖ్యంగా బస్తీలో ఉన్న పశువుల దొడ్డి దగ్గర నుంచి



క్రింద వరకు నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు.

మిగతా గల్లీల లెవెల్స్ కూడా క్రింద కలుస్తున్నాయని తెలిపారు. కావున మెయిన్ లైన్ మొదటగా వేయించడం జరుగుతుంది అని తెలిపారు.దాదాపు 140 రన్నింగ్ మీటర్స్ వరకు ఒక ఫీట్ దయా వేయించడం జరుగుతుంది అని తెలిపారు.తద్వారా మురుగునీటి సమస్యలు తీరుతాయి అని తెలిపారు.అనంతరం మిగతా గల్లీలలో కూడా నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు రమ్యభారతి, శ్రీనివాస్, నాయకులు చేగొని విఠల్ గౌడ్,సుంకోజు కృష్ణమాచారి,గోరిగె శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నారు?

**- బీజేపీ ఇన్‌చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రశ్న**

**మైలర్‌దేవ్‌పల్లి మార్చి 25 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో కొనసాగుతున్నారో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు."ఎమ్మెల్యే వెంట తిరిగే నాయకులకే ఆయన ఏ పార్టీలో ఉన్నారో తెలియక గందరగోళం నెలకొంది. గతంలో "నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నా" అని చెప్పిన ప్రకాష్ గౌడ్, ఇప్పటి వరకు ఏ అభివృద్ధి పనులు చేశారో వివరాలు ప్రజలకు తెలియజేయాలి.





తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి" అని ఆయన అన్నారు. ఇటీవల ఆరాంఘర్-జూ పార్క్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం కు ఎమ్మెల్యే గైర్హాజరు కావడం, అలాగే కాటేదాన్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సమావేశంలో కూడా పాల్గొనకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

అసెంబ్లీ సమావేశాల్లో ఆయన ఏ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. "ముసుగేసుకొని సీఎం రేవంత్ రెడ్డితో కండువా వేయించుకోవడం, అనంతరం సింగపూర్ వెళ్లిపోవడం ప్రజల్లో అనేక ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి. ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తాను ఏ పార్టీలో ఉన్నారో స్పష్టంగా ప్రకటించి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి" అని తోకల శ్రీనివాస్ రెడ్డి హితవు పలికారు.

## ఇంకుడుగుంతలతో నీటిని ఒడిసి పడదాం

**చందానగర్, మార్చి25, (వార్త వేదిక సూర్య):** ప్రపంచ నీటి దినోత్సవ సందర్భంగా జలమండలి మరియు అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జల సంరక్షణ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడమైనది .ఇందులో భాగంగా డివిజన్ 17 లో ఉషోదయ ఎన్క్లేవ్ బీహెచ్ఈఎల్ హెచ్ఐజీ ఫేజ్ 11 మదీనగూడలో




నిర్వహించిన కార్యక్రమంలో డీజీమ్ అమీరుద్దీన్ మాట్లాడుతూ 'ప్రతీ ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని కోరడమైనది. మేనేజర్ శ్రీహరి మాట్లాడుతూ మంచి నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రసిడెంట్ అశోక్ మాట్లాడుతూ నగరవాసులకు మంచి నీటిని సరఫరా చేయుటకు జలమండలి ఎంతోకృషి చేయడం జరుగుతుంది ఎండ కాలములో నీటి నీ పొదుపుగా వాడుకోవాలి మనము కొంత నీరు పొదుపు చేసినా ఆర్థిక ఇబ్బంది తగ్గుతుంది. కావున అందరు ఇంకుడు గుంతలు కట్టుకొని భూగర్భ జలాలు భూమీ లోనికి ఇంకించ వలసిందిగా కోరారు. కాలనీ సొసైటీ ప్రెసిడెంట్ రాంరెడ్డి పల్లంరాజు మాట్లాడుతూ వర్షపు నీటిని భూగర్భములో పంపించి భూగర్భ జలాలు పెరుగుటకు సహకరించాలని కోరారు. వాటర్ ఎయిడ్ అబ్రహం మాట్లాడుతూ గేటెడ్ కమ్యూనిటీ పార్క్స్ బహుళ అంతస్తుల భవనాలలో ఇంజక్షన్ బోర్ వెల్ నిర్మించుకొనే పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మెంబెర్స్ మరియు జలమండలి సిబంది పాల్గొన్నారు అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ జలప్రతిజ్ఞ చేయించారు.



## రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

**నెల్లికుదురు, మార్చి 25,(వార్త వేదిక సూర్య):** నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి రైస్‌మిల్‌లో పిడిఎస్ రేషన్ బియ్యం సుమారు 430, క్వింటాళ్లు అక్రమంగా తరలిస్తుండగా జిల్లా సివిల్ సప్లై అధికారులు ప్రేమ్ కుమార్, సంబంధిత సిబ్బంది కలిసి పట్టుకున్నారు, లబ్ధిదారుల నుండి అక్రమంగా కొనుగోలు చేసి వాటిని క్లీనింగ్ పాలిష్ చేసి వరంగల్ లోని సాయి లక్ష్మి రైస్ మిల్లు ద్వారా అమ్మకాలు జరుపుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరిగితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, క్షేత్రస్థాయిలో నిఘా పెంచి ప్రతి మిల్లులను తనిఖీ చేయడం జరుగుతుందని ఎలాంటి అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. రాజరాజేశ్వరి రైస్ మిల్లు మేనేజర్ గోవర్ధన్ రెడ్డి పై శాఖా పరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# 3వ రోజుకు చేరుకున్న సిపిఎం పాదయాత్ర

## గ్రామాల్లో పలు సమస్యలపై అధ్యయనం



**రామన్నపేట, మార్చి 25 (వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తుర్కపల్లి,సూరారం, బాచుప్పల గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని మంగళవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల సమగ్రాభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర మూడో రోజుకు చేరుతుంది. తుర్కపల్లి సూరారం బాచుప్పల పల్లివాడ మునిపంపుల గ్రామాల్లో యాత్ర బృందం పర్యటించి ప్రజల్ని సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాదయాత్ర బృందం సారధి జల్లెల పెంటయ్య మాట్లాడుతూ మండల కేంద్రానికి దూరంగా ఉండబడిన గ్రామాలైన తుర్కపల్లి సూరారం బాచుప్పల గ్రామాల్లో సమస్యలు తీవ్రంగా వేధిస్తున్నాయని. పాఠశాలల్లో టీచర్లు ఇతర ప్రభుత్వ సిబ్బంది రవాణా సౌకర్యం లేక రావడానికి ఇబ్బంది పడుతున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు గుంతలమయంగా మారడంతో ప్రయాణాలు నరక కోపంగా మారుతున్నాయి. బస్సులు రాక విద్యార్థులు మండల కేంద్రానికి వచ్చి చదువుకోలేక విద్యను మధ్యలోనే మానేస్తున్నారు. తుర్కపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ దశలోనే ఆగిపోయింది. సూరారం గ్రామంలో పశువుల దావకాన నిర్మించి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ పూర్తి కావడం లేదు. మూసి కాల్వ ఇండ్ల సమీపంలో ఉండడంతో అధిక వర్షాలు వచ్చినప్పుడు నీరు ఇండ్లలోకి రావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అమ్మనబోలు నుండి సూరారం రహదారిలో కల్వర్టు లేక అధిక వర్షాలు వచ్చినప్పుడు రోడ్డు దాటలేకపోతున్నారు. ఉప్పు చెరువు దగ్గర రోడ్డుకు ఉన్న భద్రత కూడా కూలి ప్రమాదంగా తలపిస్తున్నది. గ్రామాల ప్రత్యేక అధికారులు కనీసం గ్రామ వైపు చూసే పరిస్థితి లేదు సమస్యలపై కేంద్రీకరించేవారు లేరు. ఉపాధి కూలీకి పోతే ?100 కూడా పడడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు, గన్నెబోయిన విజయ భాస్కర్, వేముల సైదులు,బోడిగే రజిత, గొరిగే సోములు, మేడి గణేష్,కొమ్ము అంజమ్మ, శానగొండ రాము,పాదయాత్ర సమన్వయ కర్తలు వనం ఉపేందర్,బల్గురి అంజయ్య, కల్లూరి నగేష్, తొలుపునూరి శ్రీనివాస్, అవగంటి రవీందర్ ,మెట్టు శ్రవణ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివకుమార్ ఈర్లపల్లి ముత్యాలు,గాదె నరేందర్, మునికుంట్ల లెనిన్, పుట్టల ఉదయ్ కుమార్, ఇతరులు పాల్గొన్నారు.

# ఆర్థిక నైపుణ్యతను సాధించాలి..

### ఆర్థిక విద్యా రంగంలో విద్యార్థినీలు రాణించాలి.

### రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లక్ష్మీశ్రావ్య




**కీసర, 25 మార్చి (వార్తా వేదిక సూర్య):** మెరుగైన ఆర్థిక నైపుణ్యతను సాధించి నేటి సమాజానికి దిక్సూచిగా విద్యార్థినీలు రాణించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సీహెచ్. లక్ష్మి శ్రావ్య అన్నారు. మంగళవారం ఎస్ఎస్‌టి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కీసర ఆధ్వర్యంలో మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బిసి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత తోపాటు విద్యా, ఉద్యోగ నైపుణ్యాల పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్థిక విద్యా రంగంలో విద్యార్థులు రాణించి సైబర్ నేరాలకు గురి కాకుండా ప్రతి ఒక్కరిని చైతన్యవంతం చేసే దిశగా కృషి చేయాలన్నారు. దేశ ఆర్థిక అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషించాలన్నారు. సైబర్ మోసాల ద్వారా ఖాతాదారులు ఎక్కువగా నష్టపోతున్నారని సైబర్ మోసగాళ్ల వలలో పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ పై ఫిర్యాదు చేయడం, బ్యాంకుల నుండి కలిగిన అంతరాయానికి ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మెన్ పథకం కింద ఫిర్యాదు ఫైల్ చేయడానికి మార్గాలను దిశా నిర్దేశం చేశారు. బ్యాంకింగ్ రంగంలో గల ఉద్యోగ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండి సమాజ చైతన్యానికి కృషి చేయాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్ అంటూ ప్రజలను మోసగిస్తున్న చర్యలపై జాగ్రత్తలను చెప్పారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ బీమా ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాధించే లక్ష్యాలను దిశగా ముందడుగు వేసి ఉన్నతంగా రాణించాలని కోరారు. ఇష్టమున్న రంగాన్ని ఎంచుకొని లక్ష్యాన్ని చేదించాలన్నారు.

ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొని విజయం సాధించాలని కోరారు. అంతకుముందు విద్యార్థులు చీరల పై వేసిన డిజైన్లను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ డిస్టిక్ మేనేజర్ శివప్రసాద్, ప్రిన్సిపాల్ వనజాత, వైస్ ప్రిన్సిపల్ గంగావతి, ఎస్ఎస్‌టిసిఎఫ్ ఎల్ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, కీసర మండల కోఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్, కౌన్సిలర్ ఉమామహే శ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పాలడుగు ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం






**రామన్నపేట, మార్చి25(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల లోని పాలడుగు ప్రభుత్వ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో మంగళవారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు ఆఫీసర్ కొండూరు సత్తయ్య ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ మార్చి 22, 1993 నుండి ఐక్యరాజ్యసమితి ఆదేశానుసారం ప్రపంచ నీటి దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. హిమని నదాల సంరక్షించడానికి నీటిని పొదుపుగా వాడుకోవడం, నీటిని వృధా చేయొద్దని, నీటిని కాలుష్యం చేయకూడదని అన్నారు. ప్రతి సంవత్సరం 2.2 బిలియన్ల మందికి హిమాలయాలు కరిగి నదుల ద్వారా నీరు వస్తుందని అన్నారు. హిమనీ నదాలు కరిగిపోవడం వల్ల నీటి కొరత వరదలు, కొండ చర్యలు విరిగిపడడం మరియు సముద్రమట్టాలు పెరగడం బిలియన్ల మంది ప్రజలు మరియు పర్యావరణ వ్యవస్థలకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. వాతావరణ మార్పుల కారణంగా హిమనీనదాలు వేగంగా కరుతున్నాయని ప్రపంచ నీటి చక్రాలకు అంతరాయం కలిగిస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులో నీటి వనరులను భద్రపరచడానికి ఉద్గారాలను తగ్గించడం మరియు స్థిరమైన నీటి నిర్వహణ చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై కమలాకర్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను పెంచేందుకు ప్రజలలో నమ్మకం కల్గించాలి

### మోత్కూరులో ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన యాదాద్రి కలెక్టర్ హనుమంతరావు





**మోత్కూరు: మార్చి 25 (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను పెంచేం దుకు వైద్యులు నిశ్శబ్దత తో సేవలందించాలని యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంత రావు సూచించారు.

మంగళవారం నాడు మోత్కూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో గర్భిణీ స్త్రీలు ప్రవేట్ ఆసుపత్రిలకు వెళ్లడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఆరోగ్య చికిత్స కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయకుండా ప్రభుత్వ వైద్య సేవలు ఉపయోగించు కోవాల న్నారు. వైద్యానికి వచ్చిన ప్రజలను వైద్యులు పట్టించుకోకపోతే ప్రభుత్వ ఆసుపత్రులలో ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేస్తున్నామని వాటిలో తమ అభిప్రాయాలతో ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. మేజర్ ప్రమాదాలైనప్పుడు ప్రభుత్వ హాస్పిటల్లో మంచి ఫిజికల్ వైద్యులు ఉంటున్నారని ప్రజలు వాటిలో వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. ఆసుపత్రిలో మెడిసిన్ పూర్తిస్థా యిలో అందుబాటులో ఉందని వైద్యాధికా రులు మరింత బాధ్యతగా పనిచేసే ప్రజలలో నమ్మకం కలిగేలా కృషి చేయాలన్నారు అనంతరం ఆసుపత్రిలో పరిసరాలను విభా గాలను సందర్శించి ,రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

#### తహశీల్దార్ కార్యాలయం తనిఖీ


ప్రజలకు అందవల్సిన సేవలను వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేసవికాలం వచ్చినందుకు గ్రామాలలో తాగునీటి సమస్యలపై దృష్టి పెట్టాలని, త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామా లను గుర్తించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజె క్టులో భాగంగా ఎంపికైన మండలంలోని పాటమట్ల గ్రామంలో 45 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని వాటిలో ఇప్పటికే 15 ఇండ్లు ప్రారంభమైయ్యాయని చెప్పారు. ఇందిరమ్మ ఇంటి నిర్మా ణాలకు ఇసుక మెటీరియల్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని తహశీల్దారుకు సూచించారు.అనంతరం ఎం.పీ.డీ.వో మున్సిపల్ కమీషనర్‌లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ విధానంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.

ఎల్.ఆర్.ఎస్ విషయంపై మోత్కూరు మున్సిపాలిటీ లో 3,650 ఉండగా 390 మంది రెగ్యులైజేషన్ కోసం వారు చెల్లించవలసిన ఫీజును చెల్లించాలని కమిషనర్ కలెక్టర్‌కు తెలిపారు. రూరల్ ప్రాంతాలలో 202 మంది చెల్లించవల్సి ఉండగా 19 మంది మాత్రమే రెగ్యులరేషన్ చేసుకున్నారని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ గడువు ముగింపు ఈ నెల 31తో ముగుస్తున్నందున 25% రాయితీ లభిస్తుందని ప్రజలలో అవగాహన విస్తృతంగా కల్పించాలని కలెక్టర్ సూచించారు ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున మున్సిపల్ కేంద్రంలో ఇంటి నల్ల పనులు 90% పూర్తి చేశారని ..దానిని 100% వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి రాంప్రసాద్, ఎంపీడీవో బాలాజీ, వైద్యాధికారులు హేమంత్ ,కుమార్ అమరావతి, ఆయా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేట్ పదవులలో దివ్యాంగులకు అవకాశం కల్పించాలి

### దివ్యంగుల విభాగం మోటకొండూరు మండల అద్యక్షుడు భువనగిరి నర్సింగరావు



**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** నామినేట్ పదవులలో దివ్యంగులకు అవకాశం కల్పించాలనీ దివ్యంగుల విభాగం మోటకొండూరు మండల అద్యక్షుడు భువనగిరి నర్సింగరావు అన్నారు.

మూటకొండూర్ మండలంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థాన పాలక మండలి ఏర్పాటు చేయడం వలన దానిలో నియమించే బోర్డు డైరెక్టర్స్ లలో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన వికలాంగులను నియమించాలని కోరారు.

కాంగ్రెసు ప్రభుత్వం వికలాంగులకు నామినేట్ పదవులలో 5% విద్య ఉద్యాగాలలో పాటు రాజకీయ రిజర్వేషన్ ఏర్పాటు చేయడం వలన ఎంతో మంది వికలాంగులకు న్యాయం జర్నుతుందన్నారు.

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థాన బోర్డు డైరెక్టర్ లలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి అని ఆలేరు ఎంఎల్ఏ ప్రభుత్వ విప్ బీర్ల అయిలన్నని వేడుకోవడం జరిగింది అన్నారు.





## న్యాయవాదులు ఇజ్రాయిల్ హత్య, గడ్డం యాదగిరిలకు సంతాపంగా విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**రామన్నపేట, మార్చి 25 (వార్తావేదిక సూర్య):** అతి కిరాతకంగా దుండగుల చే హత్యగావించబడిన ఇజ్రాయిల్ హత్యను నిరసిస్తూ, గడ్డం యాదగిరి రామన్నపేట బార్ అసోసియేషన్ సభ్యులు గుండెపోటుతో మరణించడం జరిగింది. వీరిద్దరి ఈ సంతాప సూచికంగా మంగళవారం రామన్నపేట కోర్టు లో విధులు బహిష్కరించి సంతాపాన్ని నిరసనను వ్యక్తం చేయడం జరిగింది అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్ మాట్లాడుతూ హత్యలు దాడులతో సమస్య పరిష్కారం కాదని చట్టాల ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు యాదగిరి, స్వామి, యాపాలకృష్ణారెడ్డి, కంపాటి యాదగిరి, జింకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంతు గౌడ్, డేవిడ్ పాల్వంచ జగతయ్య నకిరేకంటి మొగులయ్య, మామిడి వెంకట్ రెడ్డి. యాదాసు యాదయ్య ,సత్తయ్య, ఎల్ల శ్రీశైలం ,సంగిశెట్టి బాలరాజు, నోముల స్వామి, దినేష్ , కునూరు శ్రీనివాస్, జినుకల సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**వలిగొండ మార్చి 25 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన పోలేపల్లి బాలమ్మ సోమవారం మృతిచెందగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి మంగళవారం మృతదేహంపై పూలమాలవేసి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మృతురాలి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మంగ బాలయ్య, కొండే కిష్టయ్య, పోలేపల్లి రాములు, పబ్బతి గాని సత్తయ్య, మంగ పాండు, కాటేపల్లి పాండు, కాటేపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వలిగొండ మార్చి 25 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని పులిగిల్ల మధిర గ్రామం గోలిగూడెంకు చెందిన పిన్నింటి మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై మంగళవారం మృతిచెండడంతో వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు నక్కల మాధవ రెడ్డి సౌజన్యంతో 10 వేల రూపాయలు, బుగ్గ మనోజ్ కుమార్ 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచి రాములు, కొంతం వెంకట్ రెడ్డి, పైళ్ల నర్సిరెడ్డి, పల్సం భాస్కర్, వాకిటి సంజీవరెడ్డి, జక్కిడి చంద్రారెడ్డి, కొమ్మిడి వెంకట్ రెడ్డి, బుగ్గ పరంధామ, పర్వతం రాజు, బుగ్గ శ్రీనివాస్, పల్లెర్ల స్వామి, మెరుగు కృష్ణ బుగ్గ నాగరాజు, కళ్లెం జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 25-03-2025, మంగళవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 22,79,976/-**

**శ్రీ స్వామి వారికి 900 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 45,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,34,650/- |
| కైంకర్యములు | - | 9,501/- |
| సుప్రభాతం. | - | 6,100/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,25,700/- |
| వ్రతాలు | - | 66,400/- |
| వాహన పూజలు | - | 6,700/- |
| VIP దర్శనం | - | 1,80,000/- |
| ప్రచారశాఖ | - | 14,500/- |
| పాతగుట్ట | - | 20,500/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,06,000/- |
| యాదఋషి నిలయం | - | 61,894/- |
| సువర్ణ పుష్పార్చన | - | 36,000/- |
| శివాలయం | - | 6,300/- |
| శాశ్వత పూజలు. | - | 90,000/- |
| పుష్కరిణి | - | 650/- |
| ప్రసాదవిక్రయం | - | 8,02,180/- |
| లాకర్స్ | - | 400/- |
| అన్నదానం | - | 38,359/- |
| విమాన గోపురం | - | Nill/- |
| లీజెస్ | - | 4,21,692/- |
| ఇతరములు | - | 3,000/- |








## ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి

**మోత్కూరు, మార్చి 25 (వార్త వేదిక సూర్య):**
ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఇంటి,నల్లా పన్నులు చెల్లించాలని మండల పంచాయితీ అధికారి ( ఎం.పి.ఓ) జనార్ధన్ రెడ్డి ప్రజలను కోరారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు వారంలో మూడు రోజులు గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకోవాలని సూచన మేరకు మంగళవారం నాడు మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో పంచాయితీ కార్యదర్శులతో కలిసి పారిశుద్ధ పనులను ,వేసవిలో త్రాగునీటి ఎద్దడిపై గ్రామ ప్రజలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎం.పి.ఓ మాట్లాడుతూ గ్రామాలలో ఏలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకరావాలని కోరారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్ధిక చేయూత

**మోత్కూరు, మార్చి 25 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన పందుల నాగేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. నిరుపేద కుటుంబానికి చెందిన నగేష్ కుటుం బానికి మంగళవారం నాడు ఆయన 2006-07 ఎస్.ఎస్.సి. బ్యాచ్ బాల్యమిత్రులు సేకరించిన 8500 రూ..లను నగేష్ సతీమణి గీత కు అందజేశారు ఈ సందర్భంగా



బాల్య మిత్రులు మాట్లాడుతూ నగేష్ కుటుంబానికి ఎలాంటి సహాయం కావాలన్నా తాము అందుబాటులో ఉండి సహకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆ. ఎస్. ఎస్.సి. బాల్య మిత్రులు చుక్క అశోక్, కూరెళ్ళ నాగరాజు, కూరెళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు నుండి హైదరాబాద్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని డి.ఎం.కు వినతి

**మోత్కూరు, మార్చి 25(వార్త వేదిక సూర్య):**
తొర్రూరు నుండి మోత్కూరు, వయా వలిగొండ, చౌటుప్పల్, హయత్ నగర్, ఎల్.బి.నగర్ మీదుగా హైదరాబాద్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని మోత్కూరు వినియోదారుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పోచం సోమయ్య కోరారు. మంగళవారం నాడు సోమయ్య మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు వలిగొండ, రావన్నపేట, చౌటుప్పల్, ఎల్బీనగర్ హయత్ నగర్ వెళ్లాలంటే నార్కట్‌పల్లి, భువనగిరి నుంచి పోవాల్సి వస్తుందని తద్వారా రవాణా చార్జీలతో పాటు సమయం వృధా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తొర్రూరు డి.ఎం.కు చరవాణి ద్వారా వివరించి వాట్సప్ ద్వారా వినతి పత్రాన్ని పంపించినట్లు తెలిపారు డి.ఎం.. ఆయన సానుకూలంగా స్పందించి అతి



తొందరలోనే ఆ" యా "బస్ రూట్ "లను పరిశీలించి, బస్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సోమయ్య తెలిపారు.

## యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిస కావొద్దు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి

**రామన్నపేట, మార్చి 25(వార్తా వేదిక సూర్య):**
రామన్నపేట మండల యువత,విద్యార్థులు ఆన్ లైన్ అక్రమ క్రికెట్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు పడి అప్పుల పాలై జీవితాలు నాశనం చేసుకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్



రాజి రెడ్డి అన్నారు.అక్రమ బెట్టింగ్ యాప్లలో బెట్టింగ్ కు పాల్పడి ఆన్లైన్ గేమ్స్ ఆడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అన్న భ్రమలో యువత విద్యార్థులు బెట్టింగ్ యాప్స్‌కి బానిసలుగా మారి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టి తప్పుడు మార్గంలో పయనించకుండా జాగ్రత్త వహించాలని కోరారు.తల్లిదండ్రులు పిల్లలపై కోటి ఆశలతో రెక్కలు ముక్కలు చేసుకుని ఉన్నతమైన విద్యలు చదివించి ఉద్యోగాలలో స్థిరపడతారని ఆశతో ఉన్నారని అలాంటి గొప్ప తల్లిదండ్రుల ఆశలు నిరాశలు చేయవద్దని తెలిపారు.యువత పెడదారిని వదిలి సన్మార్గంలో నడిచి తల్లిదండ్రుల,పెద్దల గురువుల మాటలు విని ప్రయోజకులుగా ఎదగాలన్నారు. పిల్లలు ఉన్నత శిఖరాలలో కూర్చున్నప్పుడే తల్లిదండ్రులతో పాటు సమాజం కూడా మనల్ని గౌరవిస్తుందని తెలిపారు.



## మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్టీసీ బస్‌డిపో ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి

**మోత్కూరు, మార్చి 25 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల , ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నాడు ఈ మేరకు మోత్కూరుకు వచ్చిన కలెక్టర్ హనుమంతరావుకు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇక్కడ డిగ్రీకళాశాల లేకపోవడం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు నోచుకోలేక తమ చదు వులను ఇంటర్మీడియట్ వరకే స్వస్తి చెప్పావలసి పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

అదే విధంగా మోత్కూరులో ఆర్టీసీ బస్ డిపో లేకపోవడంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు సరైమ రవాణా మార్గాలు లేక పోవడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు తమ చదువులకు పదోతరగతి వరకె స్వస్తి చెప్పావల్సిన పరిస్థితి ఏర్పడి,.ఉన్నత విద్యకు దురమౌతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 1989 సం.. లో మోత్కూరు కు మంజురైన ఆర్టీసీ బస్ డిపో ఇక్కడ నాయకుల మధ్య ఐక్యత లేక అప్పటి వరంగల్(ప్రసుతం మహబూబాబాద్ ) జిల్లా తొర్రూరు కు వెళ్లిపోయిందని శ్రీనివాస్ గౌడ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ డిగ్రీ కళాశాల, డిపో మోత్కూరులో ఏర్పాటు కృషి చేయాలని శ్రీనివాస్ గౌడ్ కలెక్టర్‌కు ఇచ్చిన పత్రాన్ని అందించగా ఆయన సానుకూలంగా స్పందించి ఇక్కడ డిగ్రీ, డిపో ప్రభుత్వ దృష్టికి పోయి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, ఎస్.సి.ఎస్.టి బీసీ నాయకులు ఎర్రవెల్లి నాగేశ్వరరావు, ఎడ్ల భగవంత్, బద్దుల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



## మార్చి 18 మాలలకు చీకటిరోజు

### వర్గీకరణ ద్వారా మాలలను పూర్తిగా అన్యాయం

### మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య

**నల్లగొండ టౌన్, మార్చి 25 (వార్తా వేదిక సూర్య):**
తప్పుల తడకగా ఉన్న జస్టిస్ శమీమ్ అక్తర్ కమీషన్ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా ఎస్సీ వర్గీకరణ చేసి దళితులను విభజించి రాజ్యాంగం కల్పించిన సమాన, విస్తృత అవకాశాలను అందుకోకుండ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య పేర్కొన్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలోని 10 జిల్లాల్లో ఎస్సీ ల జనాభా 54,32,680 గా ఉంటే షమీమ్ అక్తర్ గారు ఇచ్చిన నివేదికలో మూడు గ్రూపులకు కలిపి జనాభాను 52,17,580గా చూపించి, మాలల జనాభాను 2,15,100 మందిని తగ్గించి చూపించి మాలలకు అన్యాయం చేశారని చెన్నయ్య మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు దాటినా, ఉమ్మడి రాష్ట్రం లోని 2011 జనాభా లెక్కలు తీసుకోవడం తో మాలల కు అన్యాయం జరిగిందని, 2007లో ఉషమెహ్రా కమీషన్ ఇచ్చిన రిపోర్ట్ లో తెలంగాణ ప్రాంతం లో మాలల కంటే మాదిగలు అభివృద్ధి చెందారని చెప్పిందని, ఈ పదేండ్ల కాలంలో మాదిగలు తెలంగాణలో మరింత అభివృద్ధి చెందారని లెక్కలు తెలియజేస్తుంటే, మాలలను అభివృద్ధి చెందిన గ్రూపులో చేర్చి అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత సమయంలో మాల సమాజమంతా ఆవేదనతో ఉందని త్వరలో మాలలి మహానాడు రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ను రూపొందించి పోరాటం కొనసాగిస్తామని, చెన్నయ్య పేర్కొన్నారు.ఈ సమావేశం లో మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బూర్గులవెంకటేశ్వర్లు లిమాల మహానాడు సీనియర్ నాయకులు జంగా శ్రీనివాస్ బంగి ఆనంద్ రావు, మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి ఎంసరళ, ఎం. శ్రీకాంత్ రామాంజనేయులు, అనిల్ కుమార్ ఎల్లస్వామి, బాలకృష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

### - మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాల

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):**
మణికొండ మున్సిపాలిటీలో ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉందని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాల అన్నారు. మంగళవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అంజలి గార్డెన్ వీధులలో గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా లాంకో హిల్స్ సమీపంలో ఉన్న 132 కె.వి సబ్ స్టేషన్ ప్రక్కన వస్తున్న టీం ఫోర్ బహుళ అంతస్తుల సముదాయం వారు సరియైన సాంకేతిక పద్ధతులు అవలంబించ కుండా డ్రైనేజ్ పైప్‌లైన్ వేసిన కారణంగా ఇప్పటికీ నాలుగు సార్లు రోడ్డు కుంగిపోవడం జరిగింది. ఈ విషయం గూర్చి పలుమార్లు అధి కారుల దృష్టికి తెచ్చి నప్పటికీ తూతూ మంత్రగా రోడ్డుపై ప్యాచ్ వర్క్ చేసి మ మః అనిపించుకొన్న కారణంగా మొత్తం రోడ్డంతా గుంతల మయంగా ఉందని, హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారు ఒక నిర్ణీత సమయం లేకుండా ఇష్టం వచ్చినప్పుడు నీళ్లు వదులుతున్న కారణంగా స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారని, పుప్పాలగూడ మెయిన్ రోడ్డు నుంచి అంజలి గార్డెన్స్ మీదగా లాంకో హిల్స్ తదితర ప్రాంతాలకు వచ్చి వెళ్లే వాహనాల సంఖ్య గణనీయంగా ఉండడంతో స్థానికులు తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా హనుమాన్ గుడి వద్ద తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకుంటోందని, ఈ ట్రాఫిక్ సమస్యను అధిగమించడం కొరకు స్కూల్ మరియు ఆఫీస్ పని వేళల్లో వన్వే ట్రాఫిక్ నిర్వహించడం, స్పీడ్ బ్రేకర్లు వేయడం, భారీ వాహనాలకు అనుమతి ఇవ్వకపోవడం లాంటి చర్యల వల్ల కొంతమేర స్థానికులకు ఉపశమనం కలుగుతుందన్నారు. వారాంతపు సంత పుప్పాలగూడ మెయిన్ రోడ్ లో ఉన్న ఇండ్ల గేట్లు ముందు ఉన్న స్థలంలో తమ వ్యాపార కార్యక్రమాలు సాగిస్తున్న కారణంగా స్థానికులకు ఇళ్లలోంచి బయటికి రావాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, ఇళ్లుగల వారు చెత్తను పోగుచేసి వీది చివర వేయడం, ఆ చెత్త వెంట వెంటనే



తీయకుండా వారంకు ఒకసారి తీయడం వలన దుర్గం దంతో స్థానికులు అనారోగ్యం పాలవుతున్నారని, వీధి దీపాలు సరిగా వెలుగడం లేదని స్థానికులు చెబు తున్నారని, ఏ రకమైన నోటీసు గానీ సమాచారం గానీ ఇవ్వకుండా ప్రస్తుతం మార్కెట్ ధరలానుసారం ఇంటి పన్ను విపరీతంగా పెంచిన కారణంగా స్థానికులు మున్సి పాలిటీ చర్యలను విమర్శిస్తున్నట్లు తెలిపారు.

సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేందర్నాధ్ రెడ్డి, గోరుకంటి విఠల్, కిరణ్ యాలాల, బండమీది మల్లేష్, కందాడ ప్రవీణ్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, రమణ మూర్తి తదితరులు డిమాండ్ చేస్తున్నారు.

## దేవాలయ అభివృద్ధికి సహకరించండి

### - దేవాలయ చైర్మన్ కడవేరు వెంకటేశం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 25 (వార్తా వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఏప్రిల్ 6న సాయంత్రం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహొత్సవం కార్యక్రమానికి శాశ్వత కళ్యాణకర్తలు సాధారణ కళ్యాణ కర్తలు , శాశ్వత దైవారాధన శాశ్వత అన్నదాతలు అన్నదాతలుగా పేర్లు నమోదు చేసుకోవాలని దేవాలయ చైర్మన్ కడవేరు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి సీత కృష్ణ లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. దేవాలయ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని , వివరాలకు సెల్ నెంబర్ 9848547288, 9290469247 సంప్రదించాలని సూచించారు .

## ఘనంగా లిటిల్ ఫ్లవర్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, మార్చి 25 (వార్త వేదిక సూర్య):**
పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో లిటిల్ ఫ్లవర్ పాఠశాల 10వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి . ఈ సందర్భంగా




మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా రాణించాలని కోరార విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా ఇష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి, లిటిల్ ఫ్లవర్ స్కూల్ చైర్మన్ లింగస్వామి, ఉపాధ్యాయులు కళావతి, ధనలక్ష్మి, కుసుమాంజలి, స్పందన ,సంతోష,స్వప్న, మేఘమాల,పావని, సంధ్యారాణి, అనురాధ ,కీర్తన, అచితా, వెన్నెల,అంజలి, భానుచంద్రిక, ఐశ్వర్య, రమ్య, ఉమా, దీపన, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు .

## బంగారం, వెండి నాణ్యతపై అవగాహన

### మోత్కూరులో స్వర్ణకారులకు అవగాహన

**మోత్కూరు, మార్చి 25 (వార్త వేదిక సూర్య):** హాల్ మార్క్ ఐ.ఎస్.ఐ. ప్రమాణాలు కల్గిన బంగారం, వెండి న్యాణ్యత పరీక్ష గురించి మంగళవారం నాడు అవేర్ నెస్ పోగ్రామ్ ను మోత్కూరు స్వర్ణ కారుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్య వైశ్య




భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి.ఐ. ఎస్.కేర్ హైదరాబాద్ వారిచే అవేర్ నెస్ పోగ్రామ్ నిర్వహించారు. ఆ సంస్థ ప్రతినిధులు ప్రశాంతి, శాస్త్రి మాట్లాడుతూ స్వర్ణకారులకు నాణ్యత ప్రమాణాలను అవగాహన కల్పిస్తూ నకిలీ ఆభరణాలను ఏలా గుర్తించాలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు మోత్కూరు అధ్యక్ష కార్యదర్శులు ఏ.వెంకటాచారి, మోత్కూరు జయప్రసాద్ విజయ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్

**వలిగొండ మార్చి 25 (వార్త వేదిక సూర్య):**
ఉమ్మడి గ్రామాలు ఉండి నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీల్లో వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించి ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద కూలీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి గ్రామపంచాయతీలు గతంలో ఉన్న గ్రామాల నుండి నూతనంగా గ్రామ



పంచాయతీలుగా ఏర్పడినప్పటికీ ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించడం లేదని, వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని, ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి కూలీలందరికీ పనులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో నీడకు టెంట్,మరియు మంచినీటిని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి కొమ్ము స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొడిగె యాదయ్య, కూలీలు రాపోలు సునీత, గోద నాగమణి, శ్యామల సాలమ్మ, దాసరి చంద్రకళ, కోనపురి కలమ్మ, రాపోలు పోశయ్య, సప్పిడి నాగమ్మ, నారి పద్మ, రాపోలు మల్లయ్య, రాపోలు శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అన్నా నగర్‌లో కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పర్యటన

**సికింద్రాబాద్ మార్చి 25(వార్త వేదిక సూర్య):**
కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ అన్నా నగర్‌లో పర్యటించారు అన్నా నగర్ లోని నాలాను పరిశీలించారు నాలా లోని మట్టిని పూటిక తీస్తామని అన్నారు.

నాలాలో చెత్త వేయకూడదానికి స్థానికులకు సూచించారు నాలాలో చెత్త వేయడం ద్వారా వర్షాలు కురుస్తే మళ్ళీ రివర్స్ లో మళ్ళీ ఇండ్లలోకి వస్తాయని అన్నారు నాలాలో చెత్త వేసే వారిని



గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎప్పటికప్పుడు అధికారులు,మేము ప్రజలకు అందుబాటులోనే ఉంటున్నామని ఎలాంటి సమస్య ఉన్న మా దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి డి ఈ సువర్ణ, ఏ ఈ కౌశిక్,బి అర్ ఎస్ నాయకులు లక్ష్మి,శ్రీకాంత్ సాయి తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 25. (వార్త వేదిక సూర్య):** తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కాజా అల్తాఫ్ హుస్సేన్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు చుక్క సైదులు మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉండడం వల్ల కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేక కళాశాల రెంట్లు కట్టలేక నానా ఇబ్బందులకు గురవుతున్నారు. కావున అధ్యాపక బృందం మొత్తం మహాత్మా గాంధీ యూనివర్సిటీ విసీని కలిసి స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్‌ని తక్షణమే రిలీజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేదంటే జరగబోయే ఇంటర్నల్స్ ప్రాక్టికల్స్ సెమిస్టర్ పరీక్షలను బందు చేస్తామని అధ్యాపక బృందం హెచ్చరిక జారీ చేయడం జరిగింది తమరు చొరవ తీసుకొని ప్రభుత్వానికి మా యొక్క సమస్యను తెలియజేయగలరని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎల్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ మరియు వివిధ డిగ్రీ కళాశాల అధ్యాపకులు వెంకన్న, బద్దం నాగరాజు దోమలపల్లి మహేందర్ మధుసూదన్ రెడ్డి నీలకంఠ వెంకన్న సంపత్ జానయ్య నరేందర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా కందిమల్ల నాగమణి రెడ్డి

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 25.( వార్త వేదిక సూర్య):** నల్లగొండ పట్టణానికి చెందిన కందిమల్ల నాగమణి రెడ్డి మహిళ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం అయ్యారు.మహిళ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు ఆధారంగా రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నాగమణి రెడ్డి మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ ను పటిష్ట పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ముఖ్యంగా మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు.



మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా తన నియామకానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిటడ్డి వెంకటరెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావుకు,జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాజుల సుకన్య ,దుబ్బ రూపకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ ముస్లిం సిబ్బందికి ఇఫ్తార్ విందు

**జిల్లా పోలీస్ శాఖ తరుపున ముస్లిం సోదరులకు, సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు.**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 25(వార్త వేదిక సూర్య):** రంజాన్ మాసం పురస్కరించుకొని జిల్లా యస్.పి ఆధ్వర్యంలో పోలీస్ శాఖలో పని చేస్తున్న ముస్లిం సిబ్బందికి పోలీస్ ఆడిటోరియం నందు ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ గారు పాల్గొనీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరుపున ముస్లిం సోదరీ, సోదరులకి రంజాన్ శు




భాకాంక్షలు తెలియజేస్తూ ముస్లిం పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తూ ఎంతో భక్తశ్రద్ధలతో నెల రోజుల పాటు ఉపవాసాలు చేస్తూన్నారని,రంజాన్ పండుగ సందర్భంగా ఈ సంవ్సరమంతా వారి వారి కుటుంబ సభ్యులతో సుఖ సంతోషములతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ ఎస్పీ రమేష్,డియస్పి లు శివరాం రెడ్డి, రాజశేఖర్ రాజు, లక్మి నారాయణ శ్రీనివాసులు,సిఐ లు,ఆర్.ఐలు యస్.ఐలు మరియు పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, ముస్లిం,హిందూ మత పెద్దలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెఎంసిలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు

**- కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్యనికి పెద్దపీట వేస్తున్నామని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర వెల్లడించారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని 16 వ డివిజన్ భాగ్యనగర్ కాలనీలో, 17 వ డివిజన్ శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పరిశీలించారు.




అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు మున్సిపల్ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం నిషేధించడం జరిగిందని, ఈ మేరకు ప్రజల సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు వెంకటేష్, సురేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.గంగిడి మనోహర్ రెడ్డి**

**నాంపల్లి మార్చి 25,మార్చి 25(వార్త వేదిక సూర్య):** నాంపల్లి మండల కేంద్రంలో నక్క సునంద ఫంక్షన్ హాల్‌లో బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహ అధ్యక్షతన మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజక వర్గ ఇన్చార్జి డాఎం గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో ఏ ఒక్కటి హామీ కూడా అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఘాటుగా విమర్శించారు. మహిళలకు ఒక ఆర్టీసీ బస్సు తప్ప మిగిలిన ఫలితాలు ఏ ఒక్కటి కూడా పూర్తి కాలేదు. ప్రధానంగా చేయూత




పథకం, మహాలక్ష్మి, కళ్యాణ లక్ష్మీ, గృహలక్ష్మి, రైతు భరోసా మొదలగు హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఎద్దేవా వేశారు. ఇచ్చిన హామీలను నేరవేర్చనందుకు బిజెపి నాయకులు క్షేత్ర స్థాయిలో అర్హులైన లబ్ధిదారుల నుండి అర్జీలను స్వీకరించి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలానికి ఒక చిన్న గ్రామపంచాయతీని యూనిట్ గా తీసుకొని రైతు భరోసా వేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఎద్దేవా వేశారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకి జవాబుదారుతనంగా పని చేయాలని సూచించారు.

ప్రతి దానికి ఢిల్లి ప్రయాణంతో సమయం వృధా తప్ప ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు చేయకుండా గ్రామాలలో పర్యటిస్తే భాజపా నాయకులు ఎంపీ, ఎమ్మెల్యేలైన సరే ఎక్కడిక్కడ ప్రతిఘటించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపనిచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి మార్చి 28 కలెక్టరేట్ ధర్నా

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,మార్చి 25 (వార్త వేదిక సూర్య):** ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మార్చి 28న జిల్లా కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాలో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు

మంగళవారం సుందరయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మార్చి నెలలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణంలో మార్చి ఒకటి నుండి పది వరకు పలు బృందాలుగా పట్టణ వ్యాప్తంగా వివిధ ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సర్వేలో వచ్చిన ప్రధాన సమస్యలు పట్టణ అభివృద్ధి ప్రణాళికా ప్రకారం జరగకుండా ప్రజాప్రతినిధుల ఇష్టారాజ్యంగా అభివృద్ధి జరిగిన ప్రాంతాలపై మరింత నిధులు కేటాయించడం విలీన శివారు ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా అభివృద్ధికి దూరంగా వేయడం జరిగిందని అన్నారు. విలీన ప్రాంతాల్లో వార్డు కార్యాలయానికి వెళ్లడం కూడా రోడ్లు లేని దుస్థితి ఉందన్నారు. పానగల్లు పెద్ద బండ విలీన ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ప్రస్తుతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలలో పడిన గుంతలు వెంటనే పూడ్చి సిసి రోడ్లు నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు కతాల గూడెం పానగల్లు పెద్ద బండ చర్లపల్లి ఎస్టి కాలనీ శేషమ్మ గూడెం తదితర స్మశాన వాటికలలో మౌలిక వసతులు కల్పించకుండా వదిలి వేయడంతో ఆక్రమణలకు గురవుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుల పాఠశాల ,ఆర్టీసీ కాలనీ, బొట్టుగూడా లలో ఉన్న స్ట్రామ్ వాటర్ పెద్ద డ్రైనేజీలపై స్లాబులు వేసి వరదనీరు రోడ్లపైకి రాకుండా




చూడాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేక జీవనోపాధి కోసం పట్టణాలకు వలసలు వచ్చి అద్దె ఇండ్లలో జీవిస్తూ సొంతింటి కల కోసం వేలాదిమంది ప్రభుత్వాలకు దరఖాస్తులు పెట్టుకొని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇల్లు లాటరీ ద్వారా ఎంపికైన వారికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామని చేసిన వాగ్దానం వెంటనే అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు అర్హత కలిగిన ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేయించాలని కోరారు గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని పేదలకు అమలవుతున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పట్టణ ప్రాంతాల్లో అమలు చేయాలని ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేసి పట్టణ పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 2018 సంవత్సరం నుండి ఆసరా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వితంతువులు, వికలాంగులు వృద్ధులు , ఒంటరి మహిళలు వృత్తిదారులు పట్టణంలో దాదాపు 2500 మంది ఉన్నారని వారికి ఆసరా పెన్షన్ అందకపోవడంతో కుటుంబాలు గడపడం ఇబ్బందిగా ఉన్నదని అర్హత కలిగి దరఖాస్తు చేసుకున్న వారందరికీ వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ విలేకర్ల సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, గాదె నరసింహ, భూతం అరుణ, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లస్థలాల పంపిణి చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

**- కనగల్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

**నల్లగొండ టౌన్, మార్చి 25 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిని ఇండ్ల స్థలాలాలకు పంపిణి చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి అన్నారు. మంగళవారం సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా కనగల్ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ.. 10 సంవత్సరాలుగా గ్రామాలలో రేషన్ కార్డులు అందలేదని రేషన్ కార్డు లేకపోవడం వలన సంక్షేమ పథకాలు పేదలకు అందడం లేదని అన్నారు. పెన్షన్లు రూపాయలు 2000/- నుంచి 4 వేలకు పెంచుతామనే మాట బూటకమని అన్నారు. అదేవిధంగా రైతుబంధు, రైతు రుణమాఫీ ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనగల్, రామచంద్రపురం తదితర గ్రామాల్లో ఇండ్లస్థలాలు ఇండ్లు వెంటనే ఇవ్వలని తెలిపారు. కొన్ని






గ్రామాలలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి కూలిపోయే దశకు చేరాయని పంపిణీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి వెంటనే అర్హులైన పేదలకు ఇండ్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.గ్రామాలలో తీవ్రమైన సమస్యలు నెలకొన్నాయని వాటి పరిష్కారానికి అధికారులు కనీసం స్పందన లేదని తెలిపారు రోడ్లు, మురికి కాలువలు ఇతర ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రజా సమస్యలపై ఈ నెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం కనగల్ మండల కార్యదర్శి కానుగు లింగస్వామి, మండల కమిటీ సభ్యురాలు ఎస్ కె సుల్తానా,ఎండీ అక్రమ్, బ్రహ్మండరెడ్డి, రామలింగమ్మ, కట్ట నర్సింహ,రాములు, సైదులు, వెంకటమ్మ, నర్సమ్మ, పార్వతమ్మ, కృష్ణయ్య, లింగయ్య, సయులు, వెంకన్న,మారయ్య తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలుకు రైస్‌మిల్లులు సంపూర్ణ సహకారం అందించాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 24. (వార్త వేదిక సూర్య):** రబీ ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రబీ ధాన్యం కొనుగోలుపై రైస్‌మిల్లర్లు, పౌర సరఫరాలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

రైస్ మిల్లర్ల సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు సానుకూలతతో ఉంటుందని, ముఖ్యంగా పెండింగ్ ట్రాన్స్‌పోర్ట్ బిల్లుల చెల్లింపు, పాత గన్ని బ్యాగుల సమస్య, ఎఫ్ సి ఐ, 67% ఈల్డింగ్ వంటి సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇందులో భాగంగా గడిచిన అక్టోబర్ నుండి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ ట్రాన్స్ పోర్ట్ బిల్లుల చెల్లింపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1400 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. తక్కిన బిల్లులను ప్రభుత్వం దశల వారీగా చెల్లిస్తోందని అప్పటివరకు వేచి ఉండాలని కోరారు. పాత గన్ని బ్యాగులకు సంబంధించిన సమస్యను పరిష్కరిస్తామని, ఇందుకు గాను రైస్ మిల్లుల వారిగా పాతగన్నీ బ్యాగుల సమాచారాన్ని సేకరించాలని ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల ఆధికారిని ఆదేశించారు. రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్టర్లను సరిగా నిర్వహించాలని ,మిర్యాలగూడ ప్రాంతంలో వెంటనే కొనుగోళ్లు,ఆన్ లోడ్ ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం వచ్చినప్పుడు టెక్నికల్ పర్సన్‌తో పాటు, హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు.

జిల్లా యంత్రాంగం తరఫున రైస్ మిల్లర్లకు పూర్తి సహకారం అందిస్తామని, అదేవిధంగా మిల్లర్లు సైతం వ్యవహరించాలని, ఎఫ్ సి ఐ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎవరిని ఉపేక్షించమని చెప్పారు. ధాన్యం కొనుగోలులో గత ఖరీఫ్ సీజన్లో జరిగిన చిన్న చిన్న లోపాలన్నింటిని అధిగమించడం జరుగుతుందని తెలిపారు.

అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో మిల్లర్లు ఖరీఫ్‌లో లాగే రబీలో సైతం సహకారం అందించాలని, ఏలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా ధాన్యాన్ని దించుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, 2022-23 ఆక్షన్ ధాన్యం, ఫిలిప్పీన్స్‌కు చెల్లించాల్సిన ధాన్యం డెలివరీ కచ్చితంగా ఇవ్వడం, ధాన్యం వాహనాలను తక్షణమే ఆన్ లోడ్ చేసుకుని వెంటనే పంపడం వంటివి చెయ్యాలని అన్నారు.

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ గత సీజన్లో ధాన్యం కొనుగోలు జిల్లాలో బాగా జరిగాయని, ఈసారి అదేవిధంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, మిల్లర్లు అన్ని రకాల ధాన్యాన్ని దించుకోవాలని కోరారు.

పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మరియు ఇన్చార్జి డిఎస్ఓ హరీష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి మాట్లాడారు.

అంతకుముందు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, భద్రాద్రి, మిర్యాలగూడ, చిట్యాల, హాలియా, నల్గొండ, దేవరకొండ, తదితర ప్రాంతాల రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం కోరినట్లుగా అన్ని రైస్ మిల్లులు బ్యాంకు గ్యారంటీని దాదాపు ఇచ్చాయని, గన్ని బ్యాగుల సమస్యను తీర్చాలని ,పెండింగ్ ట్రాన్స్:పోర్ట్ చార్జీలు చెల్లించాలని, టెండర్ ధాన్యం, తదితర విషయాలలో సహకరించాలని కోరారు.

# క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**- డిఎంహెచ్ఓ పుట్టా శ్రీనివాస్**

**ముగ్గుల పోటీలలో గెలుపొందిన దీప్తి నర్సింగ్ విద్యార్థినీలకు బహుమతుల ప్రధానం**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 24. (వార్త వేదిక సూర్య):** క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్టా శ్రీనివాస్, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధిని పురస్కరించుకొని జిల్లా టీబీ కంట్రోల్ సొసైటీ రివర్ నిమ్స్ హాస్పిటల్ నల్గొండ వారు సంయుక్తంగా నిర్వహించిన క్షయ నివారణ అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయి ముగ్గుల పోటీలు జిల్లా టీవీ కంట్రోల్ సొసైటీ గవర్నమెంట్ హాస్పిటల్ నందు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా దీప్తి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్



నర్సింగ్ విద్యార్థినీలు ప్రథమ బహుమతిని గెలుపొందారు. బహుమతులను అందజేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధిని గుర్తించి వ్యాధిగ్రస్తులకు తగిన మందులను అందజేయడం జరుగుతుంది తెలిపారు. క్షయ వ్యాధి పూర్తి నిర్మూలనే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతున్నారు. దీనిలో భాగంగా కళాశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని వారు పేర్కొన్నారు.

బహుమతులు గెలుపొందిన వారిలో శ్రీజ మల్లీశ్వరి ప్రసన్న మొదటి బహుమతిని గెలుపొందగా దీప్తి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ కొండేటి మల్లయ్య, ప్రిన్సిపాల్ జయకుమారి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినిలు చదువుతో పాటు సోషల్ యాక్టివిటీస్ లో పాల్గొని వారి యొక్క ప్రతిభను నిరూపించుకొని ప్రతి ఒక్క కార్యక్రమాలలో పాల్గొని కాలేజీ యాజమాన్యానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. బహుమతులు పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







## న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా చౌటుప్పల్ కోర్టు ముందు ధర్నా


**చౌటుప్పల్, మార్చి 25 (వార్తా వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా చౌటుప్పల్ కోర్టు ముందు చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. మరియు కోర్టు విధులను బహిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రోజురోజుకీ న్యాయవాదుల మీద దాడులు హత్యలు పెరిగిపోతున్నాయని అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అదేవిధంగా న్యాయవాది ఇజ్రాయిల్ మృతికి కారణమైన దస్తగిరిని వెంటనే శిక్షించాలని కోరారు. మరియు కొయ్యలగూడెం వాస్తవ్యులు న్యాయవాది గడ్డం యాదగిరి గుండెపోటుతో అకాల మరణం చెందడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో భారసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, సహాయ కార్యదర్శి జిల్లా రమేష్, కమిటీ సభ్యులు జక్కర్తి శేఖర్, ఆల్లి స్వాతి, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, ఎస్ఆర్ బిక్షపతి,బాల్యం వెంకట చలపతి, రాధాకృష్ణ, వాకిటి నరసింహారెడ్డి, చామట్ల జంగయ్య,పాల పరమేష్, గంగదేవి రవీందర్, కానుగు వెంకటయ్య, ఎండి ఖయ్యాం పాషా, దేశగోని శ్రీశైలం, మేడి సత్యనారాయణ,గర్దాసు రాఘవేంద్ర, పిట్టల భరత్ చంద్ర, ఎ.శంకర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## యునైటెడ్ వే అఫ్ హైదరాబాద్ బునియాడ్ సంస్థ ఆధ్వర్యంలో అంగన్వాడీ విద్యార్థులకు అవసరమైన సామగ్రి పంపిణీ

**మైలర్‌దేవ్‌పల్లి, మర్చి 25 (వార్త నివేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో శేరిలింగంపల్లి ప్రాజెక్ట్, మైలర్ దేవ్ పల్లి డివిజన్, సెక్టర్–మార్కండేయ నగర్ అంగన్వాడీ –2 బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడీ సెంటర్ –2 (ప్రీ స్కూల్)లో మంగళవారం యునైటెడ్ వే అఫ్ హైదరాబాద్ బునియాడ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన సమగ్రిని పంపిణీ చేశారు. ఈ సంద




ర్భంగా అంగన్వాడీ టీచర్లు రత్న అనిత మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇటువంటి సహాయ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచేలా సహాయపడాలని కోరారు.బునియాడ్ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే అఫ్ హైదరాబాద్ బునియాడ్ సంస్థ సతీష్ కుమార్ అంగన్వాడీ హెల్పర్స్ సంగీత శోభా తదితరులు పాల్గొన్నారు



## ఓల్డ్ కర్నూల్ రోడ్డుపై డ్రైనేజీ సమస్య

### - అధికారుల నిర్లక్ష్యంతో ప్రజా ధనం వృధా!

**మైలర్‌దేవ్‌పల్లి, మర్చి 25 (వార్త నివేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఓల్డ్ కర్నూల్ రోడ్డుపై డ్రైనేజీ సమస్య వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు డ్రైనేజీ శుభ్రం చేస్తున్నా, రెండు రోజుల్లోనే మళ్లీ నీరు నిలిచిపోతుంది. మట్టిని పూర్తిగా తొలగించకపోవడం, సమగ్ర పరిష్కారం లేకపోవడం వల్ల సమస్య కొనసాగుతోంది. ఈ నిర్లక్ష్య ధోరణి ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నదని ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి పరిస్థితి ఇంత దయనీయంగా ఉంటే, లోపలి గల్లీల పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తరచూ ప్రమాదాలు జరగుతున్నా, అధికారులు పట్టించుకోకపోవడం ఆందోళన కలిగించే విషయం సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి, శాశ్వత పరిష్కారం తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజా ధనాన్ని వృధా చేసే నిర్లక్ష్య వైఖరిని తక్షణమే పరిష్కరించాలని కోరుతున్నారు.





## అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం






**చౌటుప్పల్, మార్చి 25 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో మంగళవారం శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం సుప్రభాతం, గణపతి పూజ, నవగ్రహ పూజ కార్యక్రమం నిర్వహిం చడం నిర్వహించారు. ఉదయం 10:30 కు స్వామివారి ఎదుర్కోలు కార్యక్రమం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించి, 11:30 నిమిషాలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని



తిలకించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, చౌటుప్పల్ మండల మరియు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహా గౌడ్, పాల్గొని స్వామివార్లకు కన్యాదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క



కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం, ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఊదరి శ్యాంసుందర్, ఉష్కాగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, కోశాధికారి కానుగు శేఖర్ ముదిరాజ్ సహాయ కార్యదర్శి తొర్పునూరి మల్లేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి తొర్పునూరి నరసింహ గౌడ్, ఆరుట్ల లింగస్వామి, సంస్కృతిక కార్యదర్శులు ఎలుక రాజు మల్లేష్ , గట్టు పవన్, కార్యవర్గ సభ్యులు ఉదరి యాదయ్య, అనంతుల నరసింహ, నకిరేకంటి శ్రీశైలం, చెవ్వగొని మహేష్, చామకూర రాజయ్య, బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి, ఎదునోజు చంద్రశేఖర్ చారి, ధర్మకర్తలు బత్తుల శ్రీశైలం గౌడ్, బోయ రామచంద్రం బడుగు మాణిక్యం పాలడుగు వెంకన్న, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఊదరి మారయ్య, గౌరవ సలహాదారులు చింతల దామోదర్ రెడ్డి, చిక్క నరసింహ, నాంపల్లి శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, దాచపల్లి రాజు, నల్ల గణేష్, ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## న్యాయవాదులపై దాడులను అరికట్టడానికి ప్రభుత్వం రక్షణ చట్టాలని ఆమోదించాలి

### - లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి స్వామి

**హైదరాబాద్, మార్చి 25, (వార్త వేదిక సూర్య):** హైదరాబాదులో ప్రాక్టీసింగ్ న్యాయవాది ఇజ్రాయిల్ నీ ఉదయమే హత్య చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయం ఈ హత్యకు నీరసంగా అన్ని కోర్టులలో న్యాయవాదులు నిధులను బహిష్కరించి న్యాయవాదులకు రక్షణ చట్టాలు కావాలని నిరసన తెలియజేస్తున్నారు అందులో భాగంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి వివిధ బార్ అసోసియేషన్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మా యొక్క పోరాటం న్యాయవాదులకు రక్షణ చట్టాలు వచ్చేవరకు ఉంటుందని తెలియజేశారు.

వృత్తి నిర్వహణలో తన క్లైంట్స్‌కు సలహాలు ఇస్తే కక్షతో హత్య చేస్తున్న వ్యక్తులు ఉన్న సమాజంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు మెరుగ్గా ఉండాలంటే న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఉండాలన్నారు న్యాయమూర్తుల పైన న్యాయవాదుల పైన జరిగేటటువంటి దాడులపైన సమగ్రమైన దర్యాప్తు జరిపించి రక్షణ చట్టాలు ఏర్పడవలసినటువంటి ఆవశ్యకతను రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది అని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగుల శ్రీనివాస్ యాదవ్, పద్మారావు, గురువయ్య గౌడ్ దయ్యాల మాణిక్ రావు, బర్కా రాకేష్, బీరయ్య, జంగయ్య,అనేక






మంది జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## హన్మాపురం గ్రామంలో స్థానిక సమస్యలను, ప్రభుత్వ పథకాలను గ్రామసభల ద్వారా పరిష్కారం చేయాలి

**యాదాద్రి భువనగిరి, మార్చి 25 (వార్తా వేదిక సూర్య):** భువనగిరి మండలం హనుమాపురం గ్రామంలో స్థానికంగా ఉన్న రోడ్లు, వీధిలైట్లు, పెన్షన్లు, అర్హులైన వారికి ఇందిరమ్మ గ్రామసభల ద్వారా గుర్తించి పరిష్కారం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య అన్నారు. మంగళవారం స్థానిక కార్యదర్శికి సమస్యలపై వినతిపత్రం ఇచ్చి అనంతరం వారు మాట్లాడుతూ హనుమాపురం నుండి అనంతరం తాజ్ పూర్ రోడ్డు వరకు, అదేవిధంగా కురుమ గూడెం నుండి మన్నె వారు పంపు వరకు హనుమాపురం పాలకేంద్రం నుండి బస్వాపూర్ వరకు, హనుమపురం ఎస్సీ కాలనీ నుండి సోమనాథ్ చెరువు వరకు బీటీ రోడ్డును వేయాలి అని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా



హనుమాపురం గ్రామంలో మొత్తం 1150 మీటర్ల వరకు సిసి రోడ్డు

అవసరం ఉంది కాబట్టి వెంటనే రోడ్డులు మంజూరు చేయాలి అని వారు డిమాండ్ చేశారు. గ్రామంలో వీధి దీపాలు, దోమల నివారణకు దోమల మందును అన్ని వార్డులలో కొట్టాలని వారి డిమాండ్ చేశారు. కురుమ గూడెంలో వాటర్ ఫిల్టర్ కోసం సింగిల్ ఫేస్ మోటర్, పైపులు, గ్రామంలో ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం 30 వేల రూపాయలు, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు గ్రామసభల ద్వారా గుర్తించి వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు వీరితోపాటు నాయకులు శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ్య సహాయ కార్యదర్శి బండి శ్రీను దయ్యాల మల్లేష్ తోటకూరి నాగరాజు కుసుమ మధు పిట్టల సత్తయ్య కొన్నే పాండు పిట్టల ఎల్లయ్య, ముద్దం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే కామ్రేడ్ ధర్మభిక్షం 14వ వర్ధంతిని జయప్రదం చేయండి

**సూర్యాపేట, మర్చి 25 (వార్త వేదిక సూర్య):** సూర్యాపేట: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, అట్టడుగు, అణగారిన, బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ ధర్మభిక్షం విగ్రహం ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద నేడు 9:30 నిమిషాలకి జరుగు 14వ వర్ధంతిని జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని మంగళవారం ధర్మ భిక్షం భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు పార్లమెంట్ సభ్యునిగా, మూడు పర్యాయాలు శాసనసభ్యులుగా ఎన్నికై చట్టసభల్లో గళం విప్పిన మహనీయులు కామ్రేడ్ ధర్మ భిక్షం అని తెలిపారు. నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా తుపాకి చేతబట్టి అన్యాయానికి, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి అని చెప్పారు. నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, గీత కార్మికుల హక్కుల కొరకు, రాజీలేని పోరాటం చేసిన యోధులు అని పేర్కొన్నారు. సోమవారం సిపిఐ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సూర్యాపేటకు ధర్మభిక్షం పేరు పెట్టాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం హర్షణీయమని, ఈ విషయాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని రాష్ట్రంలో, ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొని నిరాడంబరమైన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన కామ్రేడ్ ధర్మ భిక్షం పేరును సూర్యాపేట జిల్లాకు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు సిపిఐ పట్టణ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వర్ధంతికి కార్మికులు, కర్షకులు, మేధావులు, అభిమానులు, గీత కార్మికులు, పార్టీ శ్రేణులు యువ జనలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయ వలసిందిగా కోరారు.

ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల




మల్లేశ్వరి, బొమ్మ గాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, దేశ గాని హేమలత, అయితగాని కామేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'రాబిన్‌హుడ్' లాంటి హిలేరియస్ ఫన్ ఉన్న సినిమా - శ్రీలీల



హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్ తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీలీల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**రాబిన్‌హుడ్‌లో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో నా పాత్ర పేరు నీరా వాసుదేవ్. ఫారిన్ నుంచి ఇండియా వచ్చిన అమ్మాయిగా కనిపిస్తాను. తను తన సొంత ప్రపంచంలో ఉంటుంది. ఈ ప్రపంచమంతా తన చుట్టూనే ఉంటుందని అనుకుంటుంది. ఈ క్యారెక్టర్ చాలా క్యూట్ అండ్ బబ్లీగా ఉంటుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది.

**మొదట ఈ సినిమాకి రష్మిక గారిని అనుకున్నారు కదా.. తర్వాత మీరు ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

వరుస రిలీజ్ తర్వాత నా ఎడ్యుకేషన్ కోసం కొంత గ్యాప్ తీసుకోవాలని అనుకున్నాను. అలాంటి సమయంలో వెంకి గారు కాల్ చేశారు. నిజానికి రష్మిక గారికి చాలా నచ్చిన క్యారెక్టర్ ఇది. డేట్స్ కుదరకపోవడం వల్ల చేయలేదు. పుష్ప షూటింగ్లో కలిసినప్పుడు ఆల్ ది బెస్ట్ చెప్పారు. నాకు కూడా చాలా నచ్చి చేశాను.

**నితిన్‌తో రెండోసారి కలిసి వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

నితిన్ తో వర్క్ చేయడం చాలా కంఫర్టబుల్ గా ఉంటుంది. చాలా ప్రశాంతంగా ఉంటుంది. ఆయన ఫ్యామిలీ పర్సన్ లాగా ఉంటారు. సినిమాపై టీమంతా చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాం. మాకు చాలా టైం దొరికింది. చాలా క్వాలిటీతో ఈ సినిమాని ఆడియన్స్ ముసుకు తీసుకొస్తున్నాం. సినిమాని ఆడియన్స్ మంచి హిట్ చేస్తారనే నమ్మకం ఉంది. ఈ సినిమాతో నితిన్ నాది హిట్ పెయిర్ అవుతుందనే నమ్మకం ఉంది.

**వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ ట్రాక్ గురించి?**

వెన్నెల కిషోర్ రాజేంద్రప్రసాద్ ట్రాక్ షూట్ చేస్తున్నప్పుడే పడి పడి నవ్వాము. ఇందులో వెన్నెల కిషోర్ కామెడీని చాలా ఎంజాయ్ చేశాను. మా ఇద్దరి మధ్య వచ్చే సీన్స్ కూడా హిలేరియస్ గా ఉంటాయి. మొన్న సినిమా చూసినప్పుడు కూడా విపరీతంగా ఎంజాయ్ చేశాం. రాజేంద్రప్రసాద్ గురించి మనం చెప్పాల్సిన అవసరం లేదు. ఇందులో కామెడీ అదిరిపోతుంది. ఇంత ఫన్ ఉన్న సినిమాని నా కెరీర్లో ఇప్పటివరకు చేయలేదు. నా కెరీర్లో కంప్లీట్ ఫన్ ఎంటర్‌టైనర్ గా నిలిచే సినిమా ఇది.

**మైత్రి మూవీ మేకర్స్ గురించి?**

నేను మైత్రి ఫ్యామిలీలో ఉన్నానని చెప్పుకోవడం చాలా గర్వంగా ఉంటుంది. వారి బ్యానర్ లో నటించడం చాలా ఆనందంగా ఉంది. చాలా మంచి ప్రొడ్యూసర్స్. చాలా కంఫర్టబుల్ గా చూసుకుంటారు ఇంట్లో సినిమా చేస్తే ఎలా ఉంటుందో అంత హ్యాపీగా ఉంటుంది.

# వెంకీతో మెగాస్టార్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో ఓ చిత్రానికి సన్నాహాలు జరిగిన సంగతి తెలిసిందే. చిరంజీవికి వెంకీ స్టోరి వినిపించడం నచ్చడంతో ఆయన ఒకే చేయడం జరిగింది. దీంతో మెగాస్టార్ తదుపరి చిత్రం 157 లేదా 158వ చిత్రం వెంకీదే అవుతుందని వెలుగులోకి వచ్చింది.

అప్పటికి రేసులో అనీల్ రావిపూడి లేదు. శ్రీకాంత్ ఓదెల కూడా లేదు. అయితే వాళ్లిద్దరు ఎంటర్ అయిన తర్వాత వెంకీ ప్రాజెక్ట్ గురించి మళ్లీ ఎలాంటి అప్ డేట్ లేదు. 157వ చిత్రంగా అనీల్ చిత్రం పట్టాలెక్కు తుందని...158 గా శ్రీకాంత్ ప్రాజెక్ట్ ఫైనల్ అయింది. మరి వెంకీ పరిస్థితి ఏంటి? అంటే ఆయన నెంబర్ 159 అంటే? అసలు నెంబరే లేదు అన్న సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని స్వయంగా వెంకీ కుడుముల రివీల్ చేసారు. ప్రస్తుతం వెంకీ కుడుమల నితిన్ హీరోగా 'రాబిన్ హుడ్' చిత్రాన్ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఈ నెల 28న సినిమా రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగానే మెగా ప్రాజెక్ట్ గురించిన విషయాలు పంచుకున్నారు. 'భీష్మ తర్వాత చిరంజీవితో తీయాలని ఓ కథ రాసాను. కథా ఆలోచన గురించి ఆయనకి చెప్పినప్పుడు బాగా నచ్చింది. చిరంజీవి అభిమానిని నేను. దీంతో ఆయనతో సినిమా అంటే అద్భుతంగా ఉండాలని చాలా అంశాల్ని జోడించి చాలా సమయం తీసుకుని స్క్రిప్ట్ సిద్ధం చేసాను.





# విజయ్ దేవరకొండ చేతుల మీదుగా 'హెూం టౌన్' ట్రైలర్

ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ హెూం టౌన్ స్ట్రీమింగ్‌కి రెఢీగా ఉంది. మన ఇంటి చుట్టు అల్లుకున్న జ్ఞాపకాలు, బంధాల నేపథ్యంతో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సాయిరామ్, అనీ, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్ కు శ్రీకాంత్ రెడ్డి పల్లే దర్శకత్వం వహించారు. నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మించారు. ఏప్రిల్ 4వ తేదీ నుంచి హెూం టౌన్ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్ ట్రైలర్ ను హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు.

హెూం టౌన్ ట్రైలర్ తనకు బాగా నచ్చిందని చెప్పిన విజయ్..వెబ్ సిరీస్ టీమ్ కు తన బెస్ట్ విశెస్ అందించారు. హెూం టౌన్ వెబ్ సిరీస్ ట్రైలర్ ఎమోషన్, ఎంటర్ టైన్ మెంట్ తో ఆకట్టుకుంది. ఉపాధి కోసం సొంతూర్లను వదిలి వచ్చినా, ఆ జ్ఞాపకాలను మాత్రం మర్చిపోలేం. మళ్లీ ఆ జ్ఞాపకాలను గుర్తు చేసేలా ట్రైలర్ ఉంది. జ్యోతి ఫొటో స్టూడియో జీవనోపాధిగా ఉన్న రాజీవ్ కనకాల.. తన కొడుకు శ్రీకాంత్ (ప్రజ్వల్ యాద్మ)ను విదేశాల్లో చదివించి గొప్ప స్థాయిలో చూడాలనుకుంటాడు. కానీ శ్రీకాంత్ ఫ్రెండ్స్ తో సరదాగా గడిపే ఓ సగటు మధ్య తరగతి కుర్రాడు, అతనికి చదువుల మీద శ్రద్ధ ఉండదు. ఇక్కడే కుటుంబంలో సంఘర్షణ ఏర్పడుతుంది. తండ్రి కోరుకున్నట్లు శ్రీకాంత్ విదేశాల్లో చదివేందుకు ఒప్పుకున్నాడా లేదా, కొడుకును విదేశాల్లో చదివించేందుకు మధ్య తరగతి తండ్రి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాడు అనేది హెూం టౌన్ వెబ్ సిరీస్ ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు.

# విజయ్ హీరోగా 'జన నాయగన్'

దళపతి విజయ్ చివరి సినిమా 'జన నాయగన్' జనవరి 9, 2026న విడుదల కాబోతోందని మేకర్లు అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దళపతి విజయ్ సినీ ప్రయాణానికి నివాళిలా ఈ చిత్రం ఉంటుందని మేకర్లు ఇది వరకు చెప్పేశారు. తాజాగా రిలీజ్ డేట్ ప్రకటించి మరింతగా హైప్ క్రియేట్ చేశారు. దళపతి విజయ్ నటిస్తున్న ఈ జన నాయగన్ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి బరిలోకి దించుతున్నారు. సంక్రాంతి సందడి మొదలయ్యే కంటే ముందే బాక్సాఫీస్ వద్ద విజయ్ సందడి షురూ కానుంది. కోలీవుడ్‌లో పొంగల్ అంటే విజయ్ సాధించిన రికార్డులు, వసూళ్ల వర్షం అందరికీ గుర్తుకు వస్తుంటుంది. ఇక చివరగా ఇలా సంక్రాంతి బరిలోకి విజయ్ వచ్చి రికార్డులు సునామీని సృష్టించబోతోన్నారని అందరికీ అర్థమై ఉంటుంది.

విజయ్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. స్టైలిష్ లుక్‌లో విజయ్ తన ఫ్యాన్స్‌ను ఇట్టే కట్టిపడేశారు.





# 'బ్యూటీ' భామ నీలఖికి యంగ్ సెన్సేషన్ అవార్డ్

'బ్యూటీ' చిత్రంతో నీలఖి త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ఈ సినిమాను గీతా సుబ్రమణ్యం, హలో వరల్డ్ ఫేమ్ వర్ధన్ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో అంకిత్ కొయ్య, నీలఖి హీరో హీరోయిన్లుగా నటించారు.నీలఖి తెలుగులోకి పరిచయం కాక ముందే ఒడిశాలో తన సత్తాను చాటుకుంటున్నారు. ఒడిశాలో నెంబర్ వన్ చానెల్ అయిన తరంగ్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన తరంగ్ సినీ ఉత్సవ్ కార్యక్రమంలో యంగ్ సెన్సేషన్ ఆఫ్ ది ఇయర్ డెబ్యూ ఫీమేల్ కేటగిరీలో నీలఖికి అవార్డు వచ్చింది. ఇక తెలుగులోనూ నీలఖి తన మార్క్ వేసుకుంటారని బ్యూటీ టీం ఎంతో నమ్మకంగా ఉంది. ఇప్పటికే రిలీజ్ చేసిన బ్యూటీ పోస్టర్లు, టీజర్‌లో నీలఖి అందరినీ ఆకట్టుకున్నారు. ఎమోషన్స్ పండించడంలోనూ నీలఖి పర్ఫామెన్స్ బాగుందని టీం ఇదివరకే చెప్పేసింది. ఇక బ్యూటీ సినిమాతో నీలఖి తెలుగులోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నారు. త్వరలోనే బ్యూటీ చిత్రం థియేటర్లోకి రానుంది.

వానరా సెల్యులాయిడ్ బ్యానర్ మీద మారుతి టీం ప్రొడక్ట్‌తో కలిసి జీ స్టూడియోస్ సమర్పిస్తున్న చిత్రం బ్యూటీ. ఈ మూవీకి అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కేఆర్ బన్సాల్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**